ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:76 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు సోమవారం, అక్టోబర్,19, 2026 పేజీలు:12 వెల:10రూ/-

## మనమూ అక్కడకు పోదాం..

**| ఫ్రాన్స్‌లో నిరసనలపై ట్రంప్ ఎద్దేవా**

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** హింసాత్మక నిరసనలతో ఫ్రాన్స్ అట్టుడుకుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెటైర్లు పేల్చారు. ఫ్రాన్స్ సుందరమైన దేశమని, ఎలాంటి తిరుగుబాట్లు, లూటీలు ఉండవని ఎద్దేవా చేశారు. యూఎస్ మిడ్‌టర్మ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల కెంటకీ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వబోయే 5 వేల డాలర్ల గురించి మాట్లాడుతూ ఫ్రాన్స్ ప్రస్తావన కూడా తెచ్చారు.'నేనిచ్చే 5 వేల డాలర్లతో ఫ్రాన్స్‌కు వెళ్లవచ్చు. అది చాలా సుందరమైన ప్రాంతం. విప్లవాలు, తిరుగుబాట్లు ఏవీ ఉండవు' అంటూ ఫ్రాన్స్‌లో తాజా పరిస్థితుల గురించి ట్రంప్ ఎద్దేవా చేశారు.

# ఈసీ జోక్యం చేసుకోవాలి

**స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికారం యంత్రాంగం విఫలమైంది జగన్**

**| జగన్ డిమాండ్**

**| ఈసీ ప్రేక్షక పాత్ర వహిస్తోందని విమర్శ**

**| చంద్రబాబు కనుసన్నల్లో ఈసీ పనిచేస్తోందని ఆరోపణ**



**అమరావతి, ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో రాజ్యాంగ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ప్రజాస్వామ్యాన్ని అధికార పార్టీ ఖూనీ చేస్తోందని ఆదివారం ఆయన తీవ్రంగా ఆరోపించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవ-య్యాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు కనుసన్నల్లోనే రాష్ట్ర ఎన్నికల సంఘం పనిచేస్తోందని జగన్ విమర్శించారు. నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ వర్గాలు మాటువేసి, వైసీపీ అభ్యర్థులను దౌర్జన్యంగా అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. కేవలం రెండు రోజుల ముందు

2లో

# ముగిసిన నామినేషన్ల గడువు

**| చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు**

**| దర్శిలో సమయానికి చేరుకోలేక 25 మంది వైసీపీ అభ్యర్థుల వెనుదిరిగిన వైనం**

**| అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 28న పోలింగ్**

**| అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.

2లో



# విజయనగరంలో టీడీపీ-జనసేన నేతల్లో అసంతృప్తి

**| గెలుపు అవకాశాలు తక్కువ ఉన్న సీట్లు ఇచ్చారంటున్న జనసేన నాయకులు**

**| విజయనగరం మేయర్ అభ్యర్థిగా జనసేన నేత భార్య స్వతంత్ర నామినేషన్**

2లో

# కోల్‌కతా దుర్గాపూజ తొక్కిసలాట..



**| 19 మంది మృతి, ఏడుగురి అరెస్ట్**

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో దుర్గాపూజ వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చోర్‌బగాన్ దుర్గాపూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో 19 మంది ప్రాణాలు కోల్పోగా,

2లో

## ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు



**| టోమ్‌కామ్‌పై హరీశ్ రావు ఫైర్**

**| జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు**

**| 70 మంది యువకుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.4.5 లక్షల వరకు**

2లో



## ఎన్నికలు గెలవలేక వైసీపీ అల్లర్లు చేస్తోంది..

**| మంత్రి సత్య కుమార్**

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 18: ధర్మవరంలో మున్సిపల్ కార్యాలయానికి మంత్రి సత్య కుమార్ ఈరోజు చేరుకుని బీజేపీ అభ్యర్థులతో నామినేషన్ వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతిపక్షం ఓటమి అంగీకరించినట్టుగా ఉంది.

2లో



## సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

**| ప్రభుత్వంపై కవిత ఫైర్**

**| జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్**

**| కొందరి ఉద్యోగులకు రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జీతాలు తగ్గాయని ఆరోపణ**

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల

2లో

## ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

**| పాల్గొన్న సీతక్క**



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** నగరంలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క పూలను అందంగా పేర్చి.. బతుకమ్మను సిద్ధం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవనశైలికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగను వారంతా సంప్రదా యబద్ధంగా జరుపుకున్నారు.దీంతో అమరజ్యోతి ప్రాంగణం లో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ బతుకమ్మ వేడుకలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చారు.తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న సంగతి తెలిసిందే. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలు సమూహాలుగా ఏర్పడి పాటలు పాడుతూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంలోనూ ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుంది.

# జగన్‌కు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత ఉందా..?

**| అచ్చెన్నాయుడు**



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రజాస్వామ్యం గురించి ప్రశ్నిస్తు న్నా ఆయన.. 2020 స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలపై జరిగిన దాడులకు ఏమని సమాధానం చెబుతారని నిలదీశారు. ఈరోజు అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. మాచర్లలో బోండా ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్నల వాహనంపై దాడి జరిగినప్పుడు జగన్‌కు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తుకురాలేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పుంగనూరులో జనసేన అభ్యర్థి నామినేషన్ పత్రాలు చింపివేశారనే ఆరోపణలపై జగన్ ప్రభుత్వం గతంలో ఏం చర్యలు తీసుకుంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.

### ఆ ఆర్డినెన్స్ ఎందుకు తీసుకొచ్చారు..?

నాడు టీడీపీ, జనసేన అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారనే ఫిర్యాదులకు సమాధానం ఇవ్వకుండా ఇప్పుడు జగన్ నీతులు చెప్పడమేంటి..? అని మంత్రి అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎన్నికల సంఘం స్వతంత్రత గురించి మాట్లాడే జగన్.. నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలాన్ని తగ్గిస్తూ ఆర్డినెన్స్ ఎందుకు తీసుకొచ్చారు..? అని నిలదీశారు. నిమ్మగడ్డ రమేశ్‌పై తీసుకున్న చర్యలను ఏపీ హైకోర్టు కొట్టివేసిన విషయం జగన్‌కు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికల్లో పెద్దసంఖ్యలో ఏకగ్రీవాలు జరిగినప్పుడు వచ్చిన బెదిరింపులు, బలవంతపు ఉపసంహరణల ఆరోపణలకు సమాధానం ఏం చెబుతారు..? అని నిలదీశారు.

### ఎవరూ తప్పు చేసినా చట్టప్రకారం చర్యలు..

ఆనాడు జగన్ హయాంలో వైసీపీ దాడులు, బెదిరింపుల మధ్య టీడీపీ కార్యకర్తల ప్రాణాలను కాపాడుకోవడమే ప్రశ్నార్థకంగా మారిందని, చివరకు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మరిచిపోయావా జగన్..? అని మంత్రి ధ్వజమెత్తారు. పుంగనురులో ఎంపీ మిథున్‌రెడ్డి ఘటనపై జగన్ చేసిన ఆరోపణలతో సహా ఎన్నికల హింసపై నిష్పాక్షికమైన దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు. ఎవరూ తప్పు చేసినా చట్టప్రకారం చర్యలు తప్పవని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఒక్క ఉద్యోగం లేదు, కోట్లాది రూపాయలు వసూలు

మొదటి పేజీ తరువాయి

- రెండేళ్లు గడిచినా ఒక్కరికీ ఉద్యోగం రాలేదని, ఇంటర్వ్యూ కూడా జరగలేదని ఆరోపణ
- బాధితులకు నష్టపరిహారం ఇచ్చి, సీఐడీ విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్
- టోమ్‌కామ్ ఫీజులు, ఇచ్చిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70-75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు. బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## కోల్‌కతా దుర్గాపూజ తొక్కిసలాట..

మొదటి పేజీ తరువాయి



మరో 25 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూజా కమిటీ నిర్వాహకులు సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. జనసమూహాన్ని నియంత్రించడంలో నిర్లక్ష్యం జరిగిందా? భద్రతా ఏర్పాట్లలో లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది అక్టోబర్ 17, శనివారం రాత్రి సుమారు 7.40 గంటల సమయంలో ఉత్తర కోల్‌కతాలోని చోర్‌బగాన్ దుర్గాపూజ మండపం వద్ద ఈ ఘటన జరిగింది. దుర్గాపూజలో ఏడో రోజైన సప్తమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ సమయంలో భారీ వర్షం కురవడంతో వర్షం నుంచి తప్పించుకునేందుకు పలువురు మండపం వైపు పరుగులు తీశారు. ఇరుకైన వీధిలో ఒక్కసారిగా రద్దీ పెరగడంతో భక్తులు ఒకరినొకరు తోసుకున్నారు. కొందరు కిందపడటంతో తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం ఈ ఘటనలో మహిళలు, చిన్నారులు సహా 19 మంది మృతి చెందారు. మరో 25 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన కోల్‌కతా పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. వారిలో పూజా కమిటీ కార్యదర్శి రాజ్‌కుమార్ సెవ్డా, ఉపాధ్యక్షుడు శంతను దూబే ఉన్నారు. మండపం వద్ద వెదురు నిర్మాణ పనుల్లో పాల్గొన్న బిప్లబ్ ముఖర్జీతో పాటు జనసమూహాన్ని నియంత్రించే బాధ్యతలు నిర్వహించిన కౌశిక్ సాహా, పింటు డేలను కూడా అరెస్టు చేశారు.

## ఎన్నికలు గెలవలేక వైసీపీ అల్లర్లు చేస్తోంది..

మొదటి పేజీ తరువాయి

అందుకే ఆ పార్టీ నాయకులు ఎన్నికలు సక్రమంగా జరగకుండా అల్లర్లు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి దౌర్జన్యాలే చేశారు. మళ్లీ ఇప్పుడూ అవే చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో విధ్వంసాలకు పాల్పడ్డారు. ధర్మవరంలో అశాంతి సృష్టించారు. ఇలాంటి ప్రయత్నాలను సాగనివ్వం.. ప్రజలు కూడా అర్థం చేసుకుంటున్నారు' అంటూ ఆయన ఫైరయ్యారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై మంత్రి సత్య కుమార్ మండిపడ్డారు. ఆయన వీల్‌ఛైర్లలో తిప్పుతున్నది రౌడీషీటర్లనని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కరుడుగట్టిన నేరస్థులను వైసీపీ నాయకులు తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. దాడులు చేసి మళ్లీ డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. ఓటమి భయంతోనే కేతిరెడ్డి ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని ఆక్షేపించారు. గతంలో నామినేషన్ల ప్రక్రియను అడ్డుకున్న ఘనచరిత్ర కేతిరెడ్డిదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ గుండాలు రాయచోటిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని హత్య చేసే ప్రయత్నం చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి వాటిని ప్రజలు గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

స్థానిక ఎన్నికల నామినేషన్ నేపథ్యంలో వైసీపీ అల్లర్లు సృష్టించడంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని.. అందుకే ప్రజల ముందుకొచ్చి ఓట్లు అడిగే ధైర్యం లేక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్న వైసీపీ.. నీతి మాటలు చెప్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. 'కూటమి హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో పట్టణాభివృద్ధికి భారీగా నిధులు తీసుకొచ్చింది. 16వ ఆర్థిక సంఘం నాలుగున్నర లక్షల కోట్ల నిధులను ఏపీకి కేటాయించింది. కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ?ఒకే ప్రభుత్వం ఉంటేనే నిధులు బాగా వస్తాయి. అదే వేరే వారు ఇక్కడ గెలిస్తే.. నిధులు వచ్చే అవకాశం ఉండదు.

## విజయనగరంలో వేర్వేరుగా బరిలోకి టీడీపీ, జనసేన

మొదటి పేజీ తరువాయి

- నెల్లిమర్లలో బీజేపీకి చైర్మన్ పదవిపై టీడీపీ, జనసేన కార్యకర్తల అసమ్మతి రాగం

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** విజయనగరం జిల్లాలో సీట్ల సర్దుబాటు వ్యవహారం కొలిక్కి రాకపోవడంతో జనసేన నాయకులు తిరుగుబాటు అభ్యర్థులుగా మారి స్వతంత్రంగా నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయంగా కలకలం రేపుతోంది. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, నెల్లిమర్ల నగర పంచాయతీ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులపై జనసేన తీవ్ర అసంతృప్తితో ఉంది. గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్న స్థానాలను తమకు కేటాయిస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై శనివారం రాత్రి వరకు విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, బొబ్బిలి ఎమ్మెల్యే అప్పల నాయుడు జనసేన నేతలతో చర్చలు జరిపినప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు. సంప్రదింపులు విఫలం కావడంతో జనసేన నాయకులు స్వతంత్రంగా బరిలోకి దిగారు. జనసేన నాయకుడు గూరన అయ్యాల సతీమణి గూరన రాధిక, విజయనగరం మేయర్ అభ్యర్థిగా స్వతంత్రంగా నామినేషన్ దాఖలు చేశారు. వీరితో పాటు మరో 12 డివిజన్లలో జనసేన నేతలు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇదే తరహా పరిస్థితి నెల్లిమర్ల నగర పంచాయతీలోనూ నెలకొంది. అక్కడ చైర్మన్ పదవిని మిత్రపక్షమైన బీజేపీకి కేటాయించడంపై టీడీపీ, జనసేన శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీని ప్రభావంతో బీజేపీ అభ్యర్థులకు పోటీగా ఈ రెండు పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం.

## ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టండి

మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు ప్రకటించి, 24 గంటల్లో నామినేషన్లు వేయమనడం ప్రతిపక్షానికి సమయం ఇవ్వకూడదనే కుట్రలో భాగమేనని ఆరోపించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఎస్ఈసీగా నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఉన్నప్పుడు కలెక్టర్లు, ఎస్పీలను బదిలీ చేసినా తాము ధైర్యంగా ఎన్నికలకు వెళ్లి విజయం సాధించామని జగన్ గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఆ ధైర్యం లేదని విమర్శించారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ వివాదం మరింత ముదిరింది. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి తన పార్టీ అభ్యర్థులతో నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు చెలరేగాయి. ఈ హింసకు వైసీపీనే కారణమని టీడీపీ ఆరోపిస్తుండగా, తమ ఎంపీపైనే దాడి జరిగిందని వైసీపీ ప్రత్యారోపణలు చేస్తోంది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ మిథున్ రెడ్డి వందలాది మంది అనుచరులతో రావడం వల్లే ఉద్రిక్తత తలెత్తిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలపై ఇరు పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. ఈ ఆరోపణలపై ఈసీ నివేదికలు కోరినట్లు సమాచారం.

## ముగిసిన నామినేషన్ల గడువు

మొదటి పేజీ తరువాయి

ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది.

### తదుపరి షెడ్యూల్ ఇదే

నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది. షెడ్యూల్ ప్రకారం, రేపు (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

## సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

మొదటి పేజీ తరువాయి



కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయా న్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుం డగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శి ంచారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

## ఇరాన్ నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ..

- పార్లమెంట్ ఆమోదం



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ఇరాన్ మాజీ రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదే అమెరికా-ఇజ్రాయెల్ వైమా నిక దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన దాదాపు 8 నెలల తర్వాత, ఆ దేశ పార్లమెంట్ (ఇస్లామిక్ కన్సల్టేటివ్ అసెంబ్లీ) నూతన రక్షణ మంత్రిగా మెహ్రదాద్ అఖ్లాఘీ అభ్యర్థిత్వానికి అధికారికంగా ఆమోదం తెలిపింది. ఇవాళ జరిగిన పార్లమెంట్ సమావేశంలో రక్షణ, సాయుధ దళాల లాజిస్టిక్స్ మంత్రిగా ఆయనకు ఎంపీలు విశ్వాస ఓటు ప్రకటించారు. మొత్తం పోలైన 277 ఓట్లలో మెహ్రదాద్ అఖ్లాఘీకి అనుకూల ంగా 237 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన ఇరాన్ నూతన రక్షణ మంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఫిబ్ర వరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన మొదటి విడత దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఇతర సీనియర్ మిలిటరీ కమాండ ర్లతో పాటు అప్పటి రక్షణ మంత్రి అజీజ్ నసీర్‌జాదే మరణించారు. ఆ ఘటన తర్వాత సుదీర్ఘ కాలం ఖాళీగా ఉన్న ఈ అత్యంత కీలకమై న పదవికి ఇప్పుడు అఖ్లాఘీ ఎంపిక య్యారు. అఖ్లాఘీకి ఎలాం టి ప్రత్యక్ష సైనిక హోదా లేకపోయి నప్పటికీ, ఆయన ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖలో 42 సంవత్సరా లుగా సేవలు అందిస్తున్నా రు. 2013 నుంచి ఇరాన్ ఆయుధాల తయారీ సంస్థ అయిన 'ఇరానియన్ డిఫెన్స్ ఇండస్ట్రీస్ ఆర్గనైజేషన్' అధిపతిగా వ్యవహరిస్తున్నారు.

### ఐక్యరాజ్యసమితి ఆంక్షలు

న్యూక్లియర్, బాలిస్టిక్ మిస్సైల్ తయారీ కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉందనే ఆరోపణలతో 2007లోనే ఐక్యరాజ్యసమితి అఖ్లాఘీపై ఆంక్షలు విధించింది. కాగా, ఓటింగ్ ముందు అఖ్లాఘీ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖ బాధ్యతలు స్వీకరిం చడం అత్యంత సున్నితమైన అంశం. దేశ రక్షణకు ప్రస్తుత పరిణామాల వెనుక ఉన్న లాజిక్‌ను అర్థం చేసుకోవడం, భవిష్యత్తు సవాళ్లకు అనుగుణంగా సిద్ధంగా ఉండటం ఎంతో అవసరం' అని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ప్రయత్నాలు, యుద్ధ పరిణామాలు ఊపందుకుంటున్న వేళ ఇరాన్ క్షిపణి, సైనిక సాంకేతిక పరిజ్ఞానం లో అనుభవజ్ఞుడైన అఖ్లాఘీని రక్షణ మంత్రిగా ఎన్నుకోవడం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఆసుపత్రి లేని ఏకైక దేశం..

- ప్రపంచంలో సొంత ఆసుపత్రి లేని ఏకైక దేశంగా వాటికన్ సిటీ
- రోమ్ నగరంలోని ఆసుపత్రులపై ఆధారపడే వాటికన్ వాసులు
- ప్రాథమిక, అత్యవసర వైద్య సేవలు మాత్రమే వాటికన్‌లో లభ్యం
- అతి తక్కువ జనాభా, విస్తీర్ణమే దీనికి ప్రధాన కారణం



**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ప్రపంచంలో సొంతంగా ఒక్క ఆసుపత్రి కూడా లేని ఏకైక దేశం వాటికన్ సిటీ అని మీకు తెలుసా? ప్రపంచంలోనే అత్యంత చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీ ఈ విషయంలో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇటలీ రాజధాని రోమ్ నగరం నడిబొడ్డున ఉన్న ఈ చిన్న దేశం, తన పౌరుల వైద్య అవసరాల కోసం పక్కనే ఉన్న ఇటలీపై ఆధారపడుతుంది. వాటికన్ సిటీలో ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర చికిత్స అందించడానికి నిపుణులు అందుబాటులో ఉంటారు. అయితే, ఎవరైనా అనారోగ్యానికిగురై ఆసుపత్రిలో చేరాల్సి వస్తే, సర్జరీలు లేదా ప్రత్యేక వైద్యం అవసరమైతే వారిని రోమ్‌లోని ఆసుపత్రులకు తరలిస్తారు. ఈ ఏర్పాటుకు ప్రధాన కారణం వాటికన్ సిటీ విస్తీర్ణం, జనాభానే. ఈ దేశం కేవలం 0.44 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలోనే ఉంది. 2024 చివరి నాటికి ఇక్కడి జనాభా సుమారు 673 మంది మాత్రమే. ఇంత తక్కువ జనాభా, పరిమిత స్థలం ఉన్నందున పూర్తిస్థాయి ఆసుపత్రిని నిర్వహించడం సాధ్యం కాదు. దీంతో ఇక్కడి నివాసితులు, పర్యాటకులు అధునాతన వైద్య సేవల కోసం రోమ్‌లోని విస్తృతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపైనే ఆధారపడతారు.

# పండుగల వేళ నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 17:**
నగరంలో పండుగల నేపథ్యంలో నగరంలో తాగునీటి సరఫరా.. సీవరేజ్ నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఉన్నతాధికారులతో నిర్వహించిన జూమ్ సమీక్షలో పలు కీలక సూచనలు చేశారు.. ప్రధాన రహదారులు, ఉత్సవ ప్రాంతాల్లో సీవరేజ్ ఓవర్‌ఫ్లోలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్‌మిషన్ పైప్‌లైన్ లీకేజీల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర మరమ్మతులను వేగంగా పూర్తి చేయడంతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రతిరోజూ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. మంజీరా--సింగూరు నీటి లభ్యతపై అప్రమత్తంగా ఉంటూ ప్రత్యామ్నాయ నీటి సరఫరా ప్రణాళికలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

# పోలవరం వద్ద గోదావరి జలాల రంగులో మార్పులి వరద సమయంలో రాగి వర్ణం.. ప్రస్తుతం నీలి రంగులో





**పోలవరం, ట్రైనెట్ న్యూస్,అక్టోబరు 18:**
పోలవరం వద్ద గోదావరి నదీజలాల రంగు మారింది. వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదతో రాగి వర్ణంలో కనిపించిన జలాలు.. ప్రస్తుతం వరద ఉద్ధృతి తగ్గడంతో నీలి రంగులోకి మారాయి. జూలై నుంచి అక్టోబరు మొదటి వారం వరకు ఎరుపు, గోధుమ ఛాయల్లో కనిపించిన నీరు.. అక్టోబరు మధ్య నాటికి నీలి రంగులో దర్శనమిస్తోంది.. జూలై నుంచి అక్టోబరు మొదటి వారం వరకు నదిలో ఎరుపు, గోధుమ ఛాయలు కనిపించగా.. అక్టోబరు మధ్య నాటికి నీటి రంగులో స్పష్టమైన మార్పు చోటుచేసుకుంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. కొండలు, వాగుల నుంచి వచ్చిన నీటితో పాటు మట్టి, ఇసుక రేణువులు నదిలోకి చేరాయి. దీంతో పోలవరం వద్ద జలాలు రాగి రంగులో కనిపించాయి. వర్షాలు తగ్గి వరద ఉద్ధృతి సద్దుమణగడంతో నదిలోకి మట్టి చేరడం తగ్గింది. నీటిలో తేలియాడే మట్టి కణాలు నదీగర్భంలో అవక్షేపాలుగా పేరుకుపోవడంతో జలాలు నీలి రంగులోకి మారాయి.

**తగ్గిన వరద ఉద్ధృతి**
అక్టోబరు మధ్య నాటికి గోదావరిలో వరద ప్రవాహం తగ్గింది. ప్రస్తుతం నీటిలో మట్టి కణాల పరిమాణం తగ్గడంతో నదీజలాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శీలేరు నుంచి గోదావరిలోకి చేరుతున్న నీరు కూడా నీలి రంగులో ఉండటంతో పోలవరం వద్ద ఈ మార్పు కనిపిస్తోంది. వర్షాకాలంలో వరద నీటితో నిండుగా కనిపించిన గోదావరి.. ప్రస్తుతం సాధారణ ప్రవాహ పరిస్థితుల్లో కొనసాగుతోంది. పోలవరం స్పిల్‌వే వద్ద నదీజలాల రంగులో వచ్చిన మార్పు కాలానుగుణంగా మారుతున్న ప్రవాహ పరిస్థితులను ప్రతిబింబిస్తోంది.

# పౌల్ట్రీ ముడిసరుకుల ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: బండ్ల గణేష్ విజ్ఞప్తి

**మొక్కజొన్నలు, సోయాబీన్, డీఓసీ నిల్వలపై పర్యవేక్షణ చేపట్టాలి**
**-- పౌల్ట్రీ రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రికి వినతి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
తెలంగాణ రాష్ట్రంలో పౌల్ట్రీ పరిశ్రమకు అవసరమైన మొక్కజొన్నలు, సోయాబీన్, డీఓసీ తదితర ముడిసరుకులను కొంతమంది స్టాకిస్టులు గోడౌన్లలో నిల్వ ఉంచి, కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ధరలు పెంచే పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ సినీ నిర్మాత, పౌల్ట్రీ రంగంతో అనుబంధం ఉన్న బండ్ల గణేష్ విజ్ఞప్తి చేశారు.పౌల్ట్రీ రైతులకు అవసరమైన ముడిసరుకులు సకాలంలో, న్యాయమైన ధరలకు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆయన కోరారు. గోడౌన్లలో నిల్వ ఉన్న ముడిసరుకుల వివరాలను పరిశీలించి, కృత్రిమ కొరతకు తావులేకుండా సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. ఇప్పటికే అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పౌల్ట్రీ రైతులపై ముడిసరుకుల ధరల పెరుగుదలతో అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిల్వల పేరుతో ధరలు పెంచే పరిస్థితులను నివారించి, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

పౌల్ట్రీ పరిశ్రమ అనేక మంది రైతులు, కార్మికులు, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉందని, ముడిసరుకుల సరఫరాలో సమస్యలు తలెత్తితే మొత్తం పరిశ్రమపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, పౌల్ట్రీ రైతులకు అవసరమైన ముడిసరుకులు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకోవాలని బండ్ల గణేష్ వినమ్రంగా కోరారు. పౌల్ట్రీ పరిశ్రమను, రైతుల జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పౌల్ట్రీ రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, ముడిసరుకుల ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పౌల్ట్రీ రైతుల తరఫున బండ్ల గణేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఒకరికి కోత.. మరొకరికి పెంపు.. ఇదేం వివక్ష?



**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో 1195 తీసుకురావడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల జేఏసీ నాయకులతో కలిసి ఇవాళ బంజా రాహిల్స్‌ని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు ఉండగా, వారిలో కొంతమంది వేతనాలను రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు తగ్గించారని కవిత తెలిపారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, ద్రవ్యోల్బణం నానాటికీ అధికమవుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు ఉద్యోగుల వేతనాలను తగ్గించి, మరికొం దరి జీతాలను పెంచడం ఏమిటని నిలదీశారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇంత వివక్ష ఎందుకు చూపుతోందని ప్రశ్నిం చారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల వేతనాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వారికి సమయానికి జీతాలు చెల్లించ డం లేదని ఆరోపించారు. ఉద్యోగుల శ్రమను దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వెంటనే స్పందించాలని కవిత డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏటా 5 శాతం వేతనాలు పెంచాలని కేంద్ర నిబంధనల్లో ఉన్నప్పటికీ, జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం చేయడం లేదని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# సూర్యప్రభ వాహనసేవలో జాతీయ, అంతర్జాతీయ కళారూపాల వైభవం దేశవిదేశాల కళారూపాలతో తిరుమాడ వీధుల్లో భక్తిభావం

**14 కళాబృందాలు.. 411 మంది కళాకారులతో అపురూప సాంస్కృతిక ప్రదర్శనలు**
**ఉత్తమ ప్రదర్శనలిచ్చిన 5 కళాబృందాలకు టీటీడీ ఈవో సత్కారం**









**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నిర్వహించిన సూర్యప్రభ వాహనసేవలో జాతీయ, అంతర్జాతీయ కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో భక్తులను అలరించారు. వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి విచ్చేసిన కళాకారులు సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలను ప్రదర్శించడంతో తిరుమాడ వీధులు భక్తిరసంతో, సాంస్కృతిక వైభవంతో శోభిల్లాయి.

**దేశవిదేశాల కళారూపాలతో భక్తిభావం**
పుదుచ్చేరి కళాకారుల కరగట్టం, పంజాబ్ కళాకారుల భాంగ్రా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల కళాకారులు భరతనాట్యంతో అలరించారు. ఖతర్‌కు చెందిన శ్రీమతి సుచిత్ర పూవంచలిల్ బృందం భరతనాట్యం, దుబాయ్‌కు చెందిన శ్రీమతి ప్రీతి బృందం కూచిపూడి నృత్యంతో భక్తులను ఆకట్టుకున్నాయి.
తెలంగాణ లంబాడీ నృత్యం, కర్ణాటక గజేంద్రమోక్షం నృత్యరూపకం, సిక్కిం మరుణి నృత్యం, మధ్యప్రదేశ్ కథక్, పంజాబ్ భాంగ్రా ప్రదర్శనలు భారతీయ కళా సంప్రదాయాల వైవిధ్యాన్ని చాటిచెప్పాయి.

**ఉత్తమ ప్రదర్శనలిచ్చిన కళాబృందాలకు ఈవో సత్కారం**
సూర్యప్రభ వాహనసేవలో అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన ఐదు కళాబృందాలను టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర అభినందించి సత్కరించారు.

1. పుదుచ్చేరి: ఎన్. సంగీత బృందం -- కరగట్టం.
2. పంజాబ్: హర్దీప్ సింగ్ ఔజ్లా బృందం – భాంగ్రా.
3. తిరుపతి: శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల -- భరతనాట్యం.
4. ఖతర్: సుచిత్ర పూవంచలిల్ బృందం -- భరతనాట్యం.
1. దుబాయ్: ప్రీతి బృందం -- కూచిపూడి.

14 బృందాలు.. 411 మంది కళాకారుల ప్రదర్శనలు
ఈ వాహనసేవలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టులకు చెందిన మొత్తం 14 కళాబృందాల్లోని 411 మంది కళాకారులు పాల్గొన్నారు. విభిన్న ప్రాంతాల కళారూపాలు, భక్తిరసభరిత ప్రదర్శనలతో సూర్యప్రభ వాహనసేవకు విశేష శోభ చేకూరింది. సూర్యప్రభ వాహనంపై విరాజిల్లిన శ్రీ మలయప్పస్వామివారిని దర్శించుకుంటూ కళాప్రదర్శనలను తిలకించిన భక్తులు ఆనందభక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# హిమాలయ ప్రాంతాల్లో ట్రౌట్ సాగుతో ఉపాధికి ఊతం మున్స్యారీలో మత్స్య రైతులతో కేంద్ర కార్యదర్శి అభిలాక్ష్ లిఖి ముఖాముఖి

**శీతల జల మత్స్యరంగానికి పీఎంఎంఎస్‌వై కింద రూ.2,299 కోట్లకుపైగా పెట్టుబడులు**



**మున్స్యారీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
హిమాలయ ప్రాంతాల్లో శీతల జల మత్స్యసాగు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు సరిహద్దు గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని కేంద్ర మత్స్యశాఖ కార్యదర్శి డాక్టర్ అభిలాక్ష్ లిఖి పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని పిథోరాగఢ్ జిల్లా మున్స్యారీలో ఆదివారం పర్యటించిన ఆయన శీతల జల మత్స్య క్లస్టర్ అభివృద్ధి పనులను సమీక్షించారు. నమ్జులా ట్రౌట్ ఫామ్‌లో జోహార్ మత్స్య సహకార సంఘం రైతులతో సమావేశమై వారి అనుభవాలు, సాగు పరిస్థితులను తెలుసుకున్నారు.
గోరీగంగా పరివాహక ప్రాంతంలోని హిమానీనద ప్రవాహాలు, అనుకూల నీటి ఉష్ణోగ్రతలు రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి అనువుగా ఉన్నాయని లిఖి తెలిపారు. స్థానిక సహకార సంఘాల చొరవతో జీవనాధార స్థాయిలో ఉన్న మత్స్యసాగు వాణిజ్య కార్యకలాపంగా అభివృద్ధి చెందుతోందని అభినందించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 34 మత్స్య క్లస్టర్లలో పిథోరాగఢ్‌కు శీతల జల మత్స్య క్లస్టర్‌గా స్థానం కల్పించినట్లు వివరించారు.
ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద శీతల జల ప్రాంతాల్లో రూ. 2,299 కోట్లకుపైగా పెట్టుబడులతో మౌలిక వసతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లడఖ్, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో 5,600కుపైగా చేపల పెంపక ప్రవాహ తొట్టెలు, 54 హ్యాచరీలు, 293 శీతల గిడ్డంగులు, 260 చేపల మేత తయారీ యూనిట్లకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత దశాబ్దంలో ట్రౌట్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగి ఏటా దాదాపు ఐదు వేల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు.
ఉత్తరాఖండ్‌లో రూ.317 కోట్ల విలువైన మత్స్య ప్రాజెక్టులకు అనుమతులు లభించాయని తెలిపారు. వీటిలో ఆధునిక చేపల మార్కెట్లు, చేపల దిగుమతి కేంద్రాలు, సితార్‌గంజ్‌లో సమీకృత ఆక్వాపార్క్ ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.170 కోట్లతో చేపట్టిన 'ట్రౌట్ ప్రోత్సాహన్ యోజన' ద్వారా 2028--29 నాటికి 1,500 పెంపక తొట్టెలు, 100 చిన్న హ్యాచరీలు, 600 శీతల నిల్వ సదుపాయాల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.
ఈ ఏడాది జూన్‌లో ఉత్తరాఖండ్ నుంచి తొలిసారిగా నేపాల్‌కు ట్రౌట్ చేపల ఎగుమతి జరగడం కీలక విజయమని లిఖి ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇండో--టిబెటన్ బోర్డర్ పోలీస్ మధ్య ఒప్పందం ద్వారా ట్రౌట్ చేపల సరఫరా జరుగుతోందని, ఇటువంటి మార్కెట్ అనుసంధానాలు రైతులకు భరోసానిస్తాయని అన్నారు.
మున్స్యారీలో రెయిన్‌బో ట్రౌట్ సాగును పరిచయం చేయడంతోపాటు చేపపిల్లల ఉత్పత్తి, వ్యాధుల నియంత్రణ, రైతుల శిక్షణలో భీమ్‌తాల్‌లోని ఐసీఏఆర్ శీతల జల మత్స్య పరిశోధనా సంస్థ అందిస్తున్న సేవలను అభినందించారు. శీతల జల మత్స్యసాగు ద్వారా ఉపాధి వైవిధ్యం, పోషకాహార భద్రత, పర్యావరణ పర్యాటకానికి ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. మహాసీర్ వంటి అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న చేపల సంరక్షణతోపాటు సరిహద్దు గ్రామాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడంపైనా దృష్టి సారించాలని సూచించారు.

# మహాలక్ష్మి పథకం, పండుగ బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవు : టీజీఎస్ ఆర్టీసీ మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలపై టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టత

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18**
: మాజీ మంత్రి , బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా టీజీఎస్ ఆర్టీసీనిర్వహణపైచేసిన ఆరోపణలకు యాజమాన్యం స్పష్టత ఇచ్చింది. పండుగల సమయంలో బస్సు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక బస్సుల రద్దుకు సంబంధించి హరీష్ రావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని సంస్థ స్పష్టం చేస్తోంది. పండుగల సమయాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా టికెట్ ధరల నియంత్రణ, నిర్ణయాలు 2003వ సంవత్సరానికి చెందిన జీవో ఆధారంగా నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని సంస్థ తెలిపింది. సంస్థలో ఎలాంటి అదనపు భారం మోపకుండా నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వివరించింది. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి" ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని, ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. అదేవిధంగా, దసరా పండుగ వేళ బస్సు సర్వీసులను తగ్గించలేదని... ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పండుగవేళ ఊర్లకెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా ఈసారి ప్రత్యేకంగా 7,000 అదనపు బస్సులను ఏర్పాటు చేశామని, ఈ నెల 10వ తేదీ నుండి ఇప్పటివరకు కేటాయించిన అదనపు బస్సుల్లో 97 శాతం సర్వీసులను విజయవంతంగా నడిపించి ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేర్చామని తెలపడం జరిగింది. అదేవిధంగా సంస్థ ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు చేస్తూ ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నారు.
?ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు అందించడమే లక్ష్యంగా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం శ్రమిస్తోంది

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తపాలా శాఖ పురోగతి స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో లక్షకు పైగా ఫిర్యాదుల పరిష్కారం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**
స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పరిశుభ్రత, ఈ--వ్యర్థాల నిర్వహణలో తపాలా శాఖ గణనీయమైన పురోగతి సాధించింది. దేశవ్యాప్తంగా అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పెండింగ్ అంశాల పరిష్కారం, రికార్డుల సమర్థ నిర్వహణ, కార్యాలయాల్లో స్థల వినియోగం మెరుగుదలపై దృష్టి సారించింది.అక్టోబర్ 16 నాటికి 1,00,214 ప్రజా ఫిర్యాదులను పరిష్కరించినట్లు తపాలా శాఖ వెల్లడించింది. మొత్తం 1.50 లక్షల ఫిర్యాదుల పరిష్కార లక్ష్యంలో సుమారు 67 శాతం సాధించినట్లు తెలిపింది. అలాగే 1,500 అప్పీళ్ల పరిష్కార లక్ష్యానికి గాను 764 అప్పీళ్లను పరిష్కరించి, సుమారు 51 శాతం పురోగతి నమోదు చేసింది.దేశవ్యాప్తంగా 1.35 లక్షల ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు తపాలా కార్యాలయాలు సహా 73,814 ప్రదేశాల్లో నిర్వహించింది. ఇది మొత్తం లక్ష్యంలో సుమారు 55 శాతమని పేర్కొంది.
అక్టోబర్ 2 నుంచి 3,06,026 కిలోల తుక్కును విక్రయించడం ద్వారా రూ.67.56 లక్షల ఆదాయం సమకూరింది. శాస్త్రీయ ఈ--వ్యర్థాల నిర్వహణలో భాగంగా 17,980 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించి రూ.27.64 లక్షల ఆదాయం పొందినట్లు వివరించింది.
'వ్యర్థాల నుంచి సంపద' భావనకు అనుగుణంగా పశ్చిమ బెంగాల్ పోస్టల్ సర్కిల్ వినూత్న కార్యక్రమం చేపట్టింది. కోల్‌కతాలోని మెయిల్ మోటార్ సర్వీస్ సీనియర్ మేనేజర్ గదిని పాత కలపతో శాఖకు చెందిన వడ్రంగులు, మల్టీ టాస్కింగ్ సిబ్బంది పునరుద్ధరించారు.
పౌర సేవలను మెరుగుపరిచేందుకు ప్రవేశపెట్టిన 'డిజిపోస్ట్' ద్వారా గుజరాత్ పోలీసులు జారీ చేసే ట్రాఫిక్ ఈ--చలాన్లను డిజిటల్‌గా స్వీకరించి, ముద్రిత రూపంలో ప్రజలకు అందజేస్తున్నారు. ప్రచార కార్యక్రమం మిగిలిన రోజుల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలను మరింత వేగవంతం చేస్తామని తపాలా శాఖ తెలిపింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం, అక్టోబర్,19, 2026

www.trinetnews.com

## ఎస్‌సీఓ సమావేశానికి భారత్ తరపున రాజ్‌నాథ్ సింగ్
## ఈ నెల 19, 20 తేదీల్లో తజికిస్థాన్‌లో సమావేశం

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) ప్రభుత్వాధినేతల మండలి 25వ సమావేశంలో భారత్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో తజికిస్థాన్ రాజధాని దుషాంబేలో జరగనున్న సమావేశానికి హాజరయ్యేందుకు ఆయన ఆ దేశంలో పర్యటించనున్నారు.
సభ్యదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలు, పెట్టుబడులు, అనుసంధానం, ఆవిష్కరణలు, సాంస్కృతిక--మానవతా రంగాల్లో బహుపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించనున్నారు. కొనసాగుతున్న సహకార కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంతోపాటు సంస్థ ఆర్థిక, సంస్థాగత నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలను పరిశీలించనున్నారు.ఎస్‌సీఓ పరిధిలోని వివిధ వేదికల్లో భారత్ చురుగ్గా పాల్గొంటోంది. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, ప్రజల మధ్య పరస్పర సంబంధాల ద్వారా ప్రాంతీయ సహకారానికి తోడ్పడుతోంది. పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సభ్యదేశాలతో అభిప్రాయాలు పంచుకునే అవకాశాన్ని ఈ సమావేశం కల్పించనుంది.గత ప్రభుత్వాధినేతల మండలి సమావేశం 2025 నవంబర్ 18న రష్యా రాజధాని మాస్కోలో జరిగింది. ఆ సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

**లహైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అనుమతి ఇచ్చింది. తొలి విడతలో ప్రత్యక్ష నియామకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీలో అత్యధికంగా 252 పోస్టులను భర్తీచేయనుంది.అలాగే,కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల్లో చెరో 49 పోస్టులు, పాలమూరు యూనివర్సిటీలో 45 పోస్టులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీల్లో చెరో 16 పోస్టులు, తెలంగాణ యూనివర్సిటీలో రెండు పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నియామక ప్రకటనల జారీకి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## 70 లక్షల మంది ఓటర్లనే తొలగించారు: ఆర్థికవేత్త భల్లా



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ద్వారా 13 కోట్ల ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని కొంతకాలంగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అయితే, వారిలో నిజంగా అర్హులైన ఓటర్లు ఎంత మంది ఉన్నారనే ప్రశ్నకు ఆర్థికవేత్త సుర్జిత్ భల్లా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ మేరకు ఆయన ఒక బ్లాగ్‌లో ఆ వివరాలను ప్రచురించారు. సర్ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లో 70 లక్షల మంది అర్హులైన ఓటర్లను మాత్రమే వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చని అన్నారు.సర్ ముగిసిన రాష్ట్రాల్లో 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని ప్రచారం జరుగుతోంది. అయితే, అవి ఇంకా డ్రాఫ్ట్ స్టేజ్ డిలీషన్లలోనే ఉన్నాయి. అంటే ఆ ఓటర్ల పేర్లను రికార్డుల నుంచి తొలగించాలా వద్దా అన్న ప్రతిపాదన ఉంది. వాటిలో మరణాలు, రీలొకేషన్లు, డూప్లికేషన్ వంటి చట్టబద్ధమైన కారణాలు ఉన్నాయి. అలాగే తుది ఓటరు జాబితాలు ఇంకా పబ్లిష్ కాని రాష్ట్రాలు కూడా అందులో ఉన్నాయి. జనాభా, అధికారిక జనన మరణాల డేటా, సర్‌కు ముందు జరిగిన రిజిస్ట్రేషన్లు వంటి వివరాల ఆధారంగా 70 లక్షల మంది ఓటర్లను వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చు. వివరణ లేకుండా అంటే 70 లక్షల మందిలో ప్రతి ఒక్కరినీ తప్పుగా తొలగించారని కాదు' అని భల్లా పేర్కొన్నారు.

## దుర్గాష్టమి సందర్భంగా వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా
## శరన్నవరాత్రి ఉత్సవాలు
## దుర్గాదేవిగా రుద్రేశ్వరి.. శాకాంబరి దేవిగా అమ్మవారి దర్శనం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
చారిత్రక శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వరి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం అమ్మవారిని దుర్గాదేవిగా, మధ్యాహ్నం వివిధ రకాల కూరగాయలతో శాకాంబరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం నవదుర్గార్చనలు, దేవ్యథర్వశీర్ష పారాయణం, సహస్రనామ పారాయణం, లక్ష్మీనారాయణ హృదయ పారాయణం, మహావిద్యా పారాయణాలు, సుందరకాండ పారాయణం నిర్వహించారు. అనంతరం కోన శ్రీకర్ దంపతులు సమర్పించిన బెండకాయ, దొండకాయ, కాకరకాయ, టమాటా, వంకాయ, క్యారెట్, పాలకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, సొరకాయలు, రాచగుమ్మడి, నిమ్మకాయలు తదితర కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు.పురాణాల ప్రకారం దుర్గముడు అనే రాక్షసుడిని అమ్మవారు సంహరించిన పవిత్ర దినం కావడంతో అష్టమిని దుర్గాష్టమిగా జరుపుకుంటారని అర్చకులు తెలిపారు.ఆదిపరాశక్తి సమస్త సృష్టికి మూలమని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సకల ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు.దుర్గాష్టమి సందర్భంగా యాగశాలలో శ్రీ లక్ష్మీ, దుర్గ, సరస్వతీ దేవతల సమేతంగా 18 అధ్యాయాలతో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం సద్దుల బతుకమ్మను పల్లకిలో ప్రతిష్ఠించి, రుద్రేశ్వరి దేవిని అశ్వవాహనంపై పల్లకీ సేవగా ఊరేగించారు.ఆలయంలో నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకుడు పులి రజినీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు చొల్లేటి కృష్ణమాచారి, గంగపుత్ర సంఘం నాయకుడు గరిగ అశోక్, ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్, మాడిశెట్టి వరుణ్ తదితరులు పాల్గొని సేవలందించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, భరత్ శర్మ వైదిక కార్యక్రమాలను నిర్వహించగా, ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయాలిమంత్రి
## అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్ నాలుగు
## కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.2.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి అజారుద్దీన్‌ను కోరిన ఎమ్మెల్యే బాలునాయక్
దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం, క్రైస్తవ మైనారిటీల సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చేందుకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.
దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మైనారిటీల కోసం దేవరకొండ, చింతపల్లి, డిండి ప్రాంతాల్లో ఒక్కో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.50 లక్షల చొప్పున మొత్తం రూ. 1.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు అదేవిధంగా దేవరకొండలో క్రైస్తవ మైనారిటీల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.75 లక్షలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు నిర్మాణాలకు కలిపి మొత్తం రూ.2.25 కోట్ల నిధులు అవసరమవుతాయని వివరించారు.మైనారిటీ వర్గాల ప్రజలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడానికి విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే బాలునాయక్ పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో తగిన వసతులు కల్పించడం ద్వారా మైనారిటీ వర్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించవచ్చని వివరించారు.దేవరకొండ నియోజకవర్గంలోని మైనారిటీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా త్వరితగతిన మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు

## వైద్య సేవల విస్తరణకు ఏఐ కీలకం
## వారణాసిలో ఎస్‌టీపీఐ టెక్ సదస్సు.. ఆరోగ్యం, సహాయక సాంకేతికతలపై చర్చ

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కృత్రిమ మేధ (ఏఐ) కీలక పాత్ర పోషించగలదని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ అన్నారు. వారణాసిలోని ఐఐటీ బీహెచ్‌యూలో 'ఆరోగ్యం--సహాయక సాంకేతికతల కోసం ఏఐ' అంశంపై నిర్వహించిన టెక్ సదస్సులో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ), ఐఐటీ బీహెచ్‌యూలోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఐఈ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.
వైద్య సదుపాయాలు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో సేవలను విస్తరించేందుకు, వైద్యుల నిర్ణయాలకు తోడ్పడేందుకు ఏఐ ఉపయోగపడుతుందని కృష్ణన్ పేర్కొన్నారు.వ్యాధుల ప్రాథమిక పరీక్షలు, నిర్ధారణ, దూరప్రాంతాల నుంచి ఐసీయూ పర్యవేక్షణ, శస్త్రచికిత్సల ప్రణాళిక వంటి రంగాల్లో దీని వినియోగ అవకాశాలను వివరించారు. వివిధ విద్యావిభాగాల్లోఏఐబోధననుప్రవేశపెట్టడంతోపాటు సాంకేతికత,వైద్యశాస్త్రం,పరిశోధనలనుసమన్వయం చేయాలని సూచించారు. ఇండియాఏఐ మిషన్, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల మద్దతును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
ఎస్‌టీపీఐ డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ..దేశీయ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత ద్వారా ఏఐ రంగంలోనూ భారత్ సత్తా చాటగలదన్నారు. యువత ఉద్యోగార్థులుగానే కాకుండా ఉద్యోగాలు కల్పించే వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్‌టీపీఐకి చెందిన 27 వ్యవస్థాపకత కేంద్రాలు, పరిశ్రమలతో ఉన్న సంబంధాలద్వారాపరిశోధనలనుఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చడం, మేధో సంపత్తి సృష్టి, మార్కెట్ అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోనూ స్టార్టప్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.
విద్యార్థులు,అధ్యాపకులఆలోచనలనుఆచరణీయమైన స్టార్టప్‌లుగా తీర్చిదిద్దేందుకు సంస్థాగత మద్దతు అవసరమని ఐఐటీ బీహెచ్‌యూ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత్ పాత్ర అన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ వనరుల నుంచి నిధులు అందేలా అనుసంధానం చేయాలని పేర్కొన్నారు.సదస్సులో ఆరోగ్యం, సమ్మిళిత సేవలు, ప్రజల శ్రేయస్సులో ఏఐ పాత్రపై, పరిశోధనలను విస్తృతంగా అమలు చేయగల వైద్య--సహాయక పరిష్కారాలుగా మార్చడంపై రెండు చర్చాగోష్ఠులు నిర్వహించారు. ప్రభుత్వ ప్రతినిధులు, విద్యావేత్తలు, వైద్య నిపుణులు, స్టార్టప్ వ్యవస్థాపకులు పాల్గొని అభిప్రాయాలు పంచుకున్నారు.కార్యక్రమంలో సీఐఐఈ బాధ్యులు ప్రొఫెసర్ మనోజ్ కుమార్ మేశ్రామ్, ఉత్తరప్రదేశ్ స్టార్టప్ మిషన్ సీఈఓ సుమిత్ మహాజన్, బీహెచ్‌యూ వైద్య విజ్ఞాన సంస్థ ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మల్లికా తివారీ తదితరులు పాల్గొన్నారు. ఎస్‌టీపీఐ లక్నో అదనపు డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ద్వివేది వందన సమర్పణ చేశారు.

## ఇద్దరు అరెస్టు...పరారీలో మరొకరు..





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
డిజిటల్ అరెస్టు పేరుతో బాధితుల నుంచి నగదును కొట్టేసిన వాటిని దారి మళ్లించేందుకు సహకరిస్తున్న ఇద్దరిని హైదరాబాద్ సీసీఎస్ సైబర్ క్రైం పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 2025 మార్చి నెలలో నగరానికి చెందిన ఓ వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తులు వాట్సాప్ కాల్స్ చేసి తాము ఢిల్లీ పోలీసులమని మాట్లాడారు. మీ ఆధారా కార్డు, మీ వేలిముద్రలతో 6.80 కోట్ల రూపాయాల మనీ లాండరింగ్ జరిగిందని బెదిరించారు. మిమ్మల్ని అరెస్టు చేస్తామని భయపెట్టించారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని భయాందోళన రేపారు. మీ ఖాతాల్లోని డబ్బులని పంపిస్తే వెరిఫికేషన్ చేసి తిరిగిస్తామని చెప్పి బాధితుడి, ఆయన కూతురు నుంచి 29 లక్షల రూపాయలను వివిధ ఖాతాల్లోకి బదిలీ చేసుకున్నారు. డబ్బు ఎంతకీ తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చీటింగ్ కేసు దర్యాప్తు చేసిన సీసీఎస్ సైబర్ క్రైం పోలీసులు అమీర్ పేట్ కు చెందిన అష్వాక్ అహ్మద్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్ లను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ ఇద్దరు ఆర్థిక కష్టాలలో సతమవుతున్న తరుణంలో బెంగళూరుకు చెందిన సచిన్ వీరికి వాట్సాప్ లో పరిచయమైయ్యాడు. సచిన్ డిజిటల్ అరెస్టు ద్వారా బాధితుల నుంచి కొట్టేసిన డబ్బును దారి మళ్లించేందుకు మ్యూల్ ఖాతాలు కావాలని, అందుకు భారీ కమీషన్లు ఇస్తానని ఆఫర్ ఇచ్చాడు. దీంతో ఈ ఇద్దరు మ్యూల్ ఖాతాలను ఇచ్చారు. సచిన్ బాధితుల నుంచి వచ్చిన డబ్బును ఈ ఇద్దరీ మ్యూల్ ఖాతాలలో వేసే వాడు. దానిని వీరు చెక్ రూపంలో విత్ డ్రా చేసి తిరిగి వాటిని సచిన్ చెప్పినట్లుగా క్యాష్ డిపాజిట్ మెషీన్ ల ద్వారా పలు ఖాతాల్లో వేసే వారు. ఆ తర్వాత సచిన్ వాటిని ఆన్ లైన్ లో యూఎస్డిటీ డిజిటల్ కరెన్సిని కొనుగోలు చేసి వాటిని ఇండియన్ కరెన్సీ కింద కొనుగోలు చేసి దోచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రక్రీయకు సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించి ఇద్దరు నిందితులు అష్వాక్ హూస్సేన్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్ ల అరెస్టును ఆదివారం ప్రకటించారు. సచిన్ కోసం గాలిస్తున్నారు. ఇద్దరు నిందితుల నుంచి మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో అక్కాతమ్ముడు మృతి
## హయత్ నగర్ లో స్కూటీని ఢీకొట్టిన కారుఇద్దరు మృతి, చిన్నారికి తీవ్ర గాయాలు





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 18:**
దసరా వేళా పెద్ద అంబర్ పేట కు చెందిన ఒక కుటుంబంలో రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో స్కూటీని కారు వెనుక నుంచి ఢీకొనడంతో స్కూటీపై వెళ్తున్న అక్క, తమ్ముడు అక్కడికక్కడే మృతిచెందగా మూడు సంవత్సరాల చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ గ్రామానికి చెందిన జంగయ్య అంబర్ పేట్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు నలుగురు కుమార్తెలు. పెద్ద కుమార్తె రేఖ, రెండో కుమార్తె మనిషా, మూడో కూతురు అనుష, నాలుగో కూతురు శిరీష ఉన్నారు. మృతురాలి తండ్రి జంగయ్య సోదరుడి కుమారుడు ఎడుల్ల నవీన్ (25) జంగయ్య వద్దనే ఉంటున్నారు. జంగయ్య పెద్ద కుమార్తె బైండ్ల రేఖను శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేశాడు. వీరికి ఒక కుమార్తె సర్విత ఉన్నారు. కాగా దసరా పండుగ సందర్భంగా అక్కను ఇంటికి తీసుకుని రావడానికి నవీన్ స్కూటీ(టీజీ 07జీ 2690)పై సుల్తాన్ పల్లి గ్రామానికి వెళ్లి అక్క రేఖ, కొడలు సర్వితను తీసుకుని పెద్ద అంబర్ పేటకు వస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహేంద్ర థార్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్(25), రేఖ(30) అక్కడికక్కడే మృతి చెందగా, చిన్నారి సర్వితకు తీవ్ర గాయాలయ్యాయి. హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది
### కొమ్ముగూడలోని గొండ్వాణ రాయి సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో
### పాల్గొన్న ఆత్రం సుగుణక్క



**ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 18:**
జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొమ్ముగూడలోని గొండ్వాణ రాయి సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే దండారి ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు.
ఈ సమావేశంలో పంచాయతీ రాయి సెంటర్ పరిధిలోని వివిధ గ్రామాల పటేళ్లు, దండారి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.
ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. దండారి ఉత్సవాలు ఆదివాసీలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటని, తరతరాలుగా వస్తున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఈ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.దండారి ఉత్సవాల నిర్వహణ కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రభుత్వం రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.
ఈ నిధులతో ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ దండారి ఉత్సవాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి సీతక్క, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ఆత్రం సుగుణక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సార్ మేడి పూసం సోనేరావ్, గీత ధర్ దుర్వ యశ్వంత్, పవన్, గంగు, జ్ఞానేశ్వర్, లక్ష్మన్, ఆనంద్ రావ్, అరుణ్, 28 గ్రామాల పటేల్స్,దండారి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం, అక్టోబర్,19, 2026
www.trinetnews.com

## చిలకలూరిపేట 11వ వార్డు వైసీపీ అభ్యర్థిగా షేక్ షకీనా నామినేషన్ దాఖలు



, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

చిలకలూరిపేట పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 11వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ షకీనా నామినేషన్ దాఖలు చేశారు.

11వ వార్డు నుంచి వైసీపీ తరపున ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆమె తన నామినేషన్ పత్రాలను అధికారికంగా సమర్పించారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో చిలకలూరిపేటలో నామినేషన్ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది.

## తిరుపతి మున్సిపల్ ఆఫీసు ముందు అర్ధరాత్రి వర్షంలోనూ వైయస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి దీక్షా నిరసన




, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

తిరుపతి మున్సిపల్ కార్యాలయం వద్ద వైయస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ తన తల్లి రేణుకా యాదవ్‌తో కలిసి తీవ్ర నిరసన చేపట్టారు. తమకు నామినేషన్ వేసేందుకు తక్షణమే అవకాశం కల్పించాలని కోరుతూ వారు నడిరోడ్డుపై బైఠాయించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని ఈ సందర్భంగా వారు తీవ్రంగా ఆరోపించారు. ఎముకలు కొరికే చలిలో, అర్ధరాత్రి కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారు తమ నిరసన దీక్షను కొనసాగించారు. ప్రజాస్వామ్య బద్ధంగా తమ కుమారుడికి నామినేషన్ వేసే అవకాశం ఇవ్వాలని వారు అధికారులను గట్టిగా డిమాండ్ చేశారు.

## బద్వేల్‌లో తీవ్ర ఉద్రిక్తత -- వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాల చిన్చివేత కలకలం



, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

వైయస్సార్ కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

వైయస్ఆర్సీపీకి చెందిన అభ్యర్థుల నామినేషన్ పత్రాలను టీడీపీ శ్రేణులు చించేసినట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఈ సంచలన ఘటన ఆ ప్రాంతంలో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనే దానిపై ఖచ్చితమైన తేదీ వివరాలు స్పష్టంగా లేనప్పటికీ, రాజకీయ ప్రత్యర్థుల మధ్య జరిగిన ఘర్షణలో భాగంగా నామినేషన్ పత్రాల చించివేత జరిగినట్లు స్పష్టమవుతోంది.

ఈ పరిణామాల నేపథ్యంలో పోలీసులు జోక్యం చేసుకుని, తదుపరి విచారణ మరియు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలను చేపట్టారు

## సీఎం చంద్రబాబుకు నిజాయితీగా ఎన్నికలు జరిపే ధైర్యం లేదు: వైఎస్ జగన్



, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో చంద్రబాబుకు ఎక్కడ కూడా నిజాయితీగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని జగన్ తీవ్రంగా ఆరోపించారు.

ప్రస్తుత ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా, గతంలో చంద్రబాబు వద్ద సీఎస్‌గా పనిచేశారని ఆయన గుర్తుచేశారు. అంతేకాకుండా, ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడని, దీనివల్ల ఎన్నికల నిష్పక్షపాతతపై సందేహాలు కలుగుతున్నాయని వైఎస్ జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు, ఎదురైన అనుభవాలు మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలకు సంబంధించి పలు కీలక విషయాలను ఆయన ప్రస్తావించారు. రాబోయే రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ వైఫల్యాలు మరియు ఎన్నికల సరళిపై వైఎస్ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## పలుగుట్ట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదార నంద స్వాములవారి అనుష్టానదీక్ష ఈనెల 20న మంగళవారం 9 గంటల 45 నిమిషాలకు ప్రారంభం

, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

.నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం పలుగుట్ట గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదార నంద స్వాముల వారి అనుష్టాన దీక్ష ఈ నెల 20న మంగళవారం 9 గంటల 45 నిమిషాలకు ప్రారంభం శ్రీ కేదారేశ్వర ఆశ్రమం గ్రామము పలుగుట్ట లో అందరికీ ఆత్మీయ ఆహ్వానం పలికిన అధిక భక్తులు పాల్గొనాలని శ్రీ కేదారేశ్వరఆశ్రమట్రస్టువారు కోరారు



## దుర్గాదేవి శరన్నవరాత్రులఉత్సవాల సందర్భంగా అమ్మవారులను దర్శించుకున్న జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జిల్లా , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుగ్గారం మండలంలో శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో, దుర్గాదేవి ఉత్సవ కమిటీ కిష్టంపేట పాత గ్రామపంచాయతీ దగ్గర అవరనాలో, జగిత్యాల పట్టణంలో రెండో వార్డు శ్రీ గాయత్రి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సర్పంచ్, మరియు శ్రీ నవదుర్గ సేవ సమితి సభ్యులు, జగిత్యాల రెండవ వార్డ్ కౌన్సిలర్ దయ్యాల చంద్రకళ శంకర్ లు పాల్గొన్నారు. అలాగే పార్త హాస్పిటల్లో బతుకమ్మ సంబరాలు డాక్టర్ అంకశీ అరుణ ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అదువాలా జ్యోతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ బస్సులో సీటు కోసం గొడవ.. ఇద్దరు మహిళల పరిస్థితి విషమం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

తూర్పు గోదావరి జిల్లా ఏలేశ్వరం మండలం చిన్నంపేట వద్ద ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో ఇద్దరు మహిళల మధ్య చిన్న వాగ్వాదం జరిగి, అది కాస్తా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.

ఆ గొడవతో తీవ్రంగా ఆగ్రహించిన ఒక మహిళ భర్త, సుమారు ముప్పై మంది యువకులతో కలిసి బస్సును అడ్డుకుని మహిళలపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన బాధితులను మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్రస్తుతం బాధితులైన ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉంది. ప్రయాణీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రజల అభిప్రాయాలు మరియు విశ్లేషణ:**



ఈ ఫ్రీ బస్సు పథకం వల్ల ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు, పైపెచ్చు దీనివల్ల ప్రభుత్వ బడ్జెట్‌కు భారీగా నష్టం కలుగుతోంది. ఉచిత ప్రయాణాల పేరుతో ఇలా బస్సుల్లో సీట్ల కోసం మహిళలు కొట్లాడుకోవడం, దాడులు చేసుకోవడం చాలా బాధాకరం. బస్సుల్లో సీట్లు దొరక్క మగవారు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కనీసం ఆడవాళ్ళకి కూడా సరైన గౌరవం దక్కని పరిస్థితి ఏర్పడింది.

ఇలాంటి ఉచిత బస్సు పథకాలకు బదులుగా అందరికీ సమానంగా చార్జీలు ఉండేలా చూసి, ఆడవాళ్ళకి మగవాళ్ళకి కూడా సులభమైన రీతిలో తక్కువ చార్జీలు పెడితే బడ్జెట్ భారీగా లాస్ కాకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ఉచిత పథకాలకు బదులుగా మహిళల సంక్షేమం కోసం, వారి ఆర్థిక అభివృద్ధికి లేదా వేరే ఇతర పకడ్బందీ పథకాలను ప్రవేశపెడితే అందరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. అప్పుడే ఇలాంటి ఘర్షణలకు తావులేకుండా ప్రజలు ప్రశాంతంగా, సుఖంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

## జమ్మలమడుగులో తీవ్ర ఉద్రిక్తత -- ఇందిరమ్మ హౌస్ అరెస్ట్ కలకలం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

ఏపీలోని జమ్మలమడుగు ప్రాంతంలో ఆదివారం ఊహించని విధంగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.వైసీపీఅభ్యర్థిగాఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సతీమణి ఇందిరమ్మకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో ఆమె ఉత్సాహంగా నామినేషన్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధమయ్యారు. అయితే, గుండ్లకుంటలోని ఆమె స్వగృహం వద్ద పోలీసులు భారీగా మోహరించి



ఆమెను హౌస్ అరెస్ట్ చేశారు. బయట నుంచి ఎవరినీ లోపలికి వెళ్లనివ్వకుండా, అలాగే ఆమెను బయటకు రాకుండా పోలీసులు అడ్డుకోవడం అక్కడ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తాము పూర్తిగా చట్టప్రకారమే నామినేషన్ వేస్తామని ఇందిరమ్మమరియురామసుబ్బారెడ్డి పట్టుబట్టడంతో పోలీసులు,వారిమధ్యతీవ్రవాగ్వాదంచోటుచేసుకుంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉద్రిక్త పరిస్థితుల నడుమ గట్టి బందోబస్తు కొనసాగుతోంది.

## పులివెందులలో ఉద్రిక్త వాతావరణం -- పటిష్ట భద్రత మధ్య పోలీసుల మోహరింపు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

వైయస్సార్ కడప జిల్లాలోని పులివెందుల రాజకీయంగా మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు కేంద్ర బిందువుగా మారింది. ఆదివారం ఉదయం నుండి పులివెందుల పట్టణంలో అనూహ్యమైన రీతిలో హైఅలర్ట్ ప్రకటించారు. స్థానిక రాజకీయ పరిణామాలు, భద్రతా కారణాల దృష్ట్యా పట్టణంలో ఎక్కడ చూసినా పోలీసుల పహారా కనిపిస్తోంది. ముఖ్యంగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసంతో పాటు, స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కార్యాలయం పరిసర ప్రాంతాలను పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా భారీ సంఖ్యలో పోలీసు బలగాలను రంగంలోకి



దించారు.

**ముళ్లకంచెల ఏర్పాటుతో కోటలా మారిన ప్రాంతం:**

భద్రతా ఏర్పాట్లలో భాగంగా అధికారులు తీసుకున్న కఠిన చర్యలు ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎంపిక చేసిన సమస్యాత్మక ప్రాంతాల్లో, ముఖ్యంగా వైసీపీ పార్టీ కార్యాలయం మరియు దానికి ఆనుకుని ఉన్న ఆడిటోరియం చుట్టూ ముళ్లకంచెలను పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఎటువంటి నిరసనకారులు లేదాఅనధికారవ్యక్తులు లోపలికి ప్రవేశించకుండా, ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ఈ ముళ్లకంచెలతో బందోబస్తును కట్టుదిట్టం చేశారు. ప్రధాన రహదారులపై వాహనాలను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచారు.ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగానే: స్థానిక పరిస్థితులను బేరీజు వేసుకున్న పోలీసు యంత్రాంగం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.గతంలోచోటుచేసుకున్నపరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేమని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. పట్టణంలో ఎక్కడా ఉద్రిక్తతలు పెరగకుండా పటిష్టమైన నిఘా నీడలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పులివెందుల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతుండగా, రాజకీయ వర్గాల్లో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అర్హులైన పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకాలు...

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

నాగర్ కర్నూల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని



ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, అధికారులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు





## బిజినపల్లిలో సూపర్ మార్కెట్ ప్రారంభించిన : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

బిజినపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు శంకర్ గారి మన సూపర్ మార్కెట్ ను ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిద్దె రాములు గారు,డిసిసి అధ్యక్షులు వెంకట్ స్వామి గారు,మార్కెట్ కమిటీ డైరెక్టర్



నసీర్ కాంగ్రెస్ నాయకులుమాన్యనాయక్,



తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాగర్ కర్నూల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:



నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కు చెందిన సోఫియా బేగం గారికి మంజూరైన సీఎం సహాయనిధి ( సిఎంఆర్ఎఫ్ ) చెక్కును ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర జిల్లా డిసిసి కార్యదర్శి కావలి శ్రీను టౌన్ అధ్యక్షులు జక్కరాజు కాంగ్రెస్ నాయకులు హసన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే బతుకమ్మ పండుగ..ఆడబిడ్డలందారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి బాదినేని రాజమణి -రాజేందర్

, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:




ప్రకృతిని పూజించే పండుగ..ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ బతుకమ్మ.. తీరొక్క పూలతో ఎంతో సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా నేడు చివరి రోజు సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ..

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఆడబిడ్డలందరికీసద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలుతెలిపిన బాదినేని రాజమణి–రాజేందర్ ఈ బతుకమ్మ దసరా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని వారికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సోమవారం, అక్టోబర్,19, 2026
www.trinetnews.com

## నర్సింగాపూర్ హబ్సిపూర్ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల రూరల్ మండలం నర్సింగపూర్, హబ్సిపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామాల్లో మహిళలు, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు

## జగిత్యాల జిల్లాలో వెట్టి చాకిరి పై అవగాహన చైతన్య రథాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రసూనాంబ





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లాలో వెట్టి చాకిరి పై అవగాహన ప్రచారానికి చైతన్య రథాన్ని జిల్లా అడిషినల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి ఎన్. ప్రసూనాంబ గారు జెండా ఊపి ప్రారంభించారు.

వెట్టిచాకిరీ పై అవగాహన కల్పించటం, మరియు బాండెడ్ లేబర్ హెల్ప్ లైన్ 080-69434343 ను ప్రజలకు చేరువ చేయటం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ వాహనాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఈ ప్రచార వాహనం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ, వెట్టిచాకిరీ, కార్మిక హక్కులు, దోపిడికి గురైన సందర్భాల్లో ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న విధానాలపై ప్రజలకు, కార్మికులకు అవగాహన కల్పిస్తుంది ఈ సందర్భంగా పోస్టర్లను ఆవిష్కరించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్మిక కమీషనర్ శ్రీ ఎం. సురేంద్రకుమార్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి, జిల్లా వెటర్నిటి అధికారి, వివిధ శాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా న్యాయ సేవ సంస్థ సిబ్బంది మరియు ఎవో కలెక్టరేట్ గారు పాల్గొన్నారు

## బీర్పూర్, సారంగాపూర్ మండలాల్లో దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్,బోగ శ్రావణి ప్రవీణ్





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జిల్లా బీర్పూర్, సారంగాపూర్ మండలాల్లో ఏర్పాటు చేసిన పలు దుర్గాదేవి మండపాలను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్, బోగ శ్రావణి ప్రవీణ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, సమాజంలో సోదరభావం, మహిళల పట్ల గౌరవం, ధర్మ పరిరక్షణ వంటి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నరపాక అశోక్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల నరేష్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సుందర్ నాయక్, జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ బద్దెల గంగరాజు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఘర్షకుర్తి శిల్పా-రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు మహేష్ యాదవ్, శ్రీపతి రమేష్, కంచర్ల శివకుమార్, నాగరాజు, కంచర్ల వేణు, పెంద్యాల ప్రతాప్ తదితర మండల ముఖ్య నాయకులు, బీజేపీ కార్యకర్తలు, భవానీ దీక్ష స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

## కీసర ప్రధాన రోడ్డు పక్కన హోటల్ నిర్మాణం.. స్థానికులు కంప్లైంట్ ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదా?





కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

కీసర ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్లు 202,208లో భారీ హోటల్ నిర్మాణం జరుగుతుంది. స్థానికులు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారీ స్థాయి లో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? వస్తున్న ఆరోపణలకు సమాధానం ఏమిటి? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాదానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అధికారిక రికార్డుల ఆదారంగా వాస్తవాలను వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలి. ఈ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## టీడీపీకి షాక్-మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరిన 13వ వార్డు టీడీపీ నాయకులు

ఆత్మకూరు (అక్టోబర్-18) ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

-ఆత్మకూరు పట్టణంలోని, 13వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు నబీ రసూల్, ఆయన సోదరుడు నూర్ అహ్మద్ లు శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి నాయకత్వంలో, శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి



## మైతాపూర్ లో అష్టమి రోజుగిరి గుట్ట పై దుర్గాదేవి అలంకరణలో కనకదుర్గమ్మ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామం శ్రీగిరిగుట్టపై జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రుల వేడుకల్లో భాగంగా ఎనిమిదో రోజు కనకదుర్గమ్మ శ్రీ దుర్గా దేవి అవతారంలో భక్తులకు దర్శన సౌభాగ్యం కల్పించారు. దుర్గమ్మ ను అర్చకులు విశాలి ఈశ్వర్ రంజిత్ గార్లు ఎంతో చూడముచ్చటగా అలంకరణ చేసి భక్తులకు కనువిప్పు మెప్పును పొందారుఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించే నైవేద్యం పట్టించాల్సిన మంత్రం పూజా విశేషాలు దుర్గ దేవి రూపం వెనుక ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి ఆలయ ప్రధాన అర్చకులు క్యాష్నూరి మఠం జగదీశ్వర శాస్త్రి గారు చక్కగా వివరించారు. ఈ రోజు కనుక దుర్గ దేవి మండపం యందు గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ లావణ్య సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ కొల్ల ప్రమీల నారాయణ కుర్మ దివాకర్ నివేదిత బుస గంగామల్లయ్య మల్లవ్వ బొమ్మేన లక్ష్మి బాబుగార్లు పూజలు చేశారు. మహితాపూర్ శ్రీ గుట్ట శ్రీగిరిగుట్టపై శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రులలో ప్రతి రోజుకు ఒక రూపంలో దర్శనమిస్తూ భక్తులకు అభయమిచ్చే కనకదుర్గమ్మ తల్లి ఎనిమిదో రోజైన మహా దుర్గష్టం నాడు శ్రీ దుర్గా దేవి అలంకరణలో



భక్తులకు దర్శనమిస్తున్నారు శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఈ రోజున విశేషంగా ఆరాధిస్తారు. హిందూ పురాణ సంప్రదాయంలో దుర్గాదేవిని శక్తి నిచ్చే ధైర్యం ధర్మరక్షణలో ప్రతి కూడా పత్రికగా భావిస్తారు. పురాణ విశ్వాసాల ప్రకారం దుర్గ సూర్యుడిని సంహరించి లోకలను రక్షించిన అమ్మవారిని దుర్గాదేవిగా కొలుస్తారు. భక్తుల కష్టాలనుండి తొలగించి దుష్టశక్తుల నుండి రక్షించే తల్లిగా దుర్గమ్మ ను ఆరాధిస్తారు. అధర్మంపై సాధించిన విజయాల్లో ప్రత్యేకంగా అమ్మవారి ఆరాధిస్తున్నారు. మహా అష్టమి రోజున దుర్గమ్మ ను దర్శించుకుని పూజలు చేయడంతో ఎంతో విశిష్టమైన విశిష్టమైనదని భక్తుల నమ్మకం. దుర్గాష్టమి రోజున అమ్మవారి ని స్మరించుకుంటూ పూజలు చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం లభిస్తాయని విశ్వసిస్తారు. దుర్గాష్టమి రోజున అమ్మవారిని పూజించేటప్పుడు కొన్ని ప్రత్యేక ఆచారాలను కూడా పాటిస్తారు. ఈరోజు అమ్మవారిని దుర్గాదేవి అవతారంలో ఎరుపు రంగు చీరను అలంకరించి శక్తి ధైర్యం



పురములకు ప్రతీకగా భావిస్తారు.. ఈ రోజు అమ్మవారికి దుంపల స్వామి రెడ్డి రజిత గార్లు పట్టుచీరను సమర్పించారు. ఈరోజు అమ్మవారికి గారెలు కట్టు పొంగలి లేదా నిమ్మకాయ పులిహోర వంటి నైవేద్యం సమర్పించి అమ్మవారిని పూజిస్తే భయాలు తొలగి ధైర్య సాహసం పెరిగి భక్తులు విశ్వసిస్తారు శత్రు బాధలు నరదృష్టి వంటి ప్రతికూల ప్రతివాలను ప్రతికూల నుంచి అమ్మవారి రక్షిస్తున్న అందున్న నమ్ముతారు. జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు అధిగమించి శక్తిని ప్రసాదిస్తుందని కోరుకుంటూ అమ్మవారిని పూజిస్తారు. ఈ రోజు రెండు వేలకు పై గా భక్తులు వచ్చికనుక దుర్గమ్మ ను దర్శనం చేసుకున్నారు. వచ్చిన వారందరికీ ఆలయ ప్రధాన అర్చకులు జగదీశ్వర శాస్త్రి గారు తీర్థప్రసదములు ఎంత ఓపిక కొద్దీ అందజేశారు. వచ్చిన భక్తులు అందరికి గ్రామస్తుల సహాయం తో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు కుల సంఘాల నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు మహిళలు చుట్టుపక్కల గ్రామాల

## రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ, దసర పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి టీ జీవన్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల ప్రాంత ప్రజలతోపాటు, యావత్ తెలంగాణరాష్ట్రఆడబిడ్డలందరికిమాజీమంత్రివరు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రకృతిని ప్రేమిస్తూ, పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతం. బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక.. పూలను



పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండగ. పూలను దైవ స్వరూపంగా భావించి, గౌరమ్మను కొలిచే విశిష్టమైన సంప్రదాయం తెలంగాణ ఆడవిడ్డలది..

జమ్మి చెట్టు విజయానికి చిహ్నం..అందరి జీవితాల్లో సుఖ సంతోషలూ వెల్లి విరియాలనీ మనస్ఫూర్తిగాకోరుకుంటూజగిత్యాలప్రాంతమంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జీవన్ రెడ్డి

## మల్లాపూర్ మండలంలో రత్నాపూర్, వాల్గొండ,దామారాజుపల్లి, గ్రామల్లో అమ్మవారులను దర్శించుకుని అన్నదానశీలో పాల్గొన్నా..-రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చేర్మెన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి జువ్వాడి నర్సింగ్ రావు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో భరత మాత విగ్రహం వద్ద గల అమ్మవారిని దర్శించుకున్నారు మండలం కేంద్రం లోని దుర్గా దేవి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వాల్గొండ గ్రామం లో అమ్మవారి ని దర్శించుకున్నారు.

పాత దాం రాజుపల్లి గ్రామం లో వీధి దీపాలను గ్రామ సర్పంచ్ తో కలిసి ప్రారంభం చేశారు అదే విధంగాఅమ్మవారినిదర్శనంచేసుకున్నారు. అనంతరం పాత దాం రాజుపల్లి గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 5 బోర్లని ప్రారంభం చేశారు



కొత్త దాం రాజు పల్లి గ్రామంలో అమ్మవారి ని దర్శించుకునిఅనంతరంనిర్మాణంఅవుతున్నటువంటి శివాలయంని పరిశీలించి పుష్కర ఘాట్ కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగాఈరోజుపుష్కర ఘాట్ ను పరిశీలించారు..ఈ



కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, సేవ దళ్ జిల్లా అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దుర్గామాత అనుగ్రహం పొందాలి --దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

ప్రతి ఒక్కరూ దుర్గామాత అనుగ్రహాన్ని పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని మార్కండేయ ఆలయంలో, పాత రామాలయంలో, మరియు 1వవార్డులో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ దుర్గామాతలను ఆయన దర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులుప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. శరన్నవరాత్రి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు దేశంలో ఎక్కడ ఉన్నా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటారని అన్నారు. మన పూర్వీకులు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగలను సమాజంలోఐక్యత,ఆధ్యాత్మికతనుపెంపొందించేలా రూపొందించారని, ఈ శరన్నవరాత్రి ఉత్సవాలను చూస్తే అది స్పష్టంగా అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్, వంగల





కృష్ణా రెడ్డి, వేముల రాజు, పొట్ట మధు, ముత్యాల రవి కుమార్, వనం జగదీశ్వర్, రమావత్ దామోదర్, మకాం చంద్రమౌళి, పగిడిమర్రి నాగరాజు, పగిడిమర్రి సతీష్, ముదిగొండ హరిదాస్, వల్లసాని వెంకన్న, శేరిపల్లి జయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ మండలంలో ఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్ ప్రారంభోత్సవం

## –గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎంపీ అరవింద్ ధర్మపురి కృషి డాక్టర్ . బోగ శ్రావణి

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి నిధుల ద్వారా మంజూరైన హైమాస్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి పాల్గొన్నారు.

ఈ హైమాస్ట్ లైట్‌ను గ్రామ ఉపసర్పంచ్ జక్కుల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల అవసరాలను తీర్చడానికి ఎంపీ అరవింద్ ధర్మపురి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. హైమాస్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారుల వద్ద రాత్రివేళ వెలుతురు అందడంతో ప్రజలకు సౌకర్యం కలగడమే కాకుండా, రాకపోకలకుమరియుప్రజలభద్రతకుఉపయోగకరం





గాఉంటుందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి నిధులను ప్రజాఅవసరాలకువినియోగిస్తూగ్రామాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్,శ్రీపతి రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక" అని,రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

బతుకమ్మపండుగతెలంగాణసంస్కృతి,సంప్రదాయాలకు పతీకఅని,ప్రకృతినిపూలరూపంలఆరాధించేఈపండుగవ ుహిళల ఐక్యతకు, ఆత్మీయతకు నిదర్శనమనిరాయికల్ మున్సిపల్‌చైర్మన్‌కట్కామ్‌రవీందర్‌అన్నారు.

జగిత్యాలజిల్లారాయికల్‌మునిపల్‌కార్యాలయంలోతెలంగాణరాష్ట్రపండుగబతుకమ్మవేడుకలనుఘనంగానిర్వహిచారు. ఈసందర్భంగారంగురంగులపూలతోబతుకమ్మను పేర్చిసంప్రదాయబతుకమ్మపాటలుపాడుతూమహిళలుఆటపాటలతోసందడిచేశారు. పూలబతుకమ్మలతోమునిపల్ కార్యాలయప్రాంగణంపండగశోభనుసంతరించుకుంది ఈసందర్భంగాకమిషనర్‌మనోహర్‌గౌడ్‌మాట్లాడుతూతరతరాలుగావస్తున్నబతుకమ్మసాంప్రదాయాలనుకాపాడుకుంటూ,భావితరాలకుఅందించాలనిఆకాంక్షించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సంతోషంగా ఉందన్నారు



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మేనేజర్ వెంకటి, కౌన్సిలర్లు రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మాపురి, ఎలిగేటి లతిక అనిల్, తోపారపు ప్రశాంతి సురేష్, కునారపు మానస భూమేష్, బత్తిని మహేశ్వరి నాగరాజ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా టిఎంసి రాధా, మెప్మా ఆర్ పి లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిషా పట్టణ అభివృద్ధికి కేంద్ర నిధుల సాధనే లక్ష్యం!

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో మర్యాదపూర్వక భేటీ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్ ను మహిషా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ భేటీలో ముధోల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ స్థితిగతులను వివరించడంతో పాటు, పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగింది. అదేవిధంగా మహిషా పట్టణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

మహిషా పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా నిధులు మంజూరు చేసి, మహిషా నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని బండి సంజయ్ ను కోరడం జరిగింది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, పార్కులు, పారిశుధ్యం వంటి అంశాలపై నిధులు అవసరమని వివరించారు.

మహిషా పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సాధించి



మహిషాను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన బండి సంజయ్, త్వరలో మహిషా పట్టణానికి వచ్చి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరం. ఈ భేటీ మహిషా పట్టణ అభివృద్ధికి మరింత ఆశలు కల్పించింది.

ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, మహిషా పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గాలి రాజన్న, బీజేపీ మహిషా నగర యువ నాయకుడు కాసరోల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మహిషా అభివృద్ధే మా లక్ష్యండ ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే మా సంకల్పం!

కాసరోల్ల ప్రవీణ్ కుమార్

భారతీయ జనతా పార్టీ మహిషా నగర యువ

# బ్రహ్మాండాన్ని నడిపించే గురుత్వాకర్షణ శక్తి -

## అమ్మవారి "పాశ హస్తం" మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రం



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

బ్రహ్మాండాన్ని నడిపించే గురుత్వాకర్షణ శక్తి – అమ్మవారి "పాశ హస్తం" మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రం..........!!

శ్రీ లలితా త్రిపురసుందరి దేవి చేతుల్లో ఉండే ఆయుధాలలో, ఆమె ఎడమ వైపు పైచేతిలో ఉండే "పాశం" (తాడు) అనే ఆయుధం.. చాలా మందికి తెలియని ఒక అద్భుతమైన బ్రహ్మాండ రహస్యాన్ని తనలో దాచుకుంది! అని సామాజికవేత్త ఆధ్యాత్మిక వ్యక్తిగా దైవచింతన గల వ్యక్తిగా సనాతన ధర్మ పరిరక్షకురాలు ఆదేపు సంగీత రాజమౌళి ఒక ప్రకటనలోతెలిపారుఆధ్యాత్మికగ్రంథాలలో,ఈపాశాని ుఅమ్మవారుఅసురులను(రాక్షసులను)బంధించడానికి ఉపయోగించే ఒక ఆయుధంగా వర్ణించినప్పటికీ, దీని వెనుక ఉన్న అసలైన తత్త్వం ఆధునిక విజ్ఞాన



శాస్త్రంతో(మోడరన్‌సైన్స్)అచ్చుగుద్దినట్లుసరిపోలుతుంది. దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన నేపథ్యం ఇదిగో:గురుత్వాకర్షణ శక్తి – జగన్మాత పాశం:

ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రకారం, ఈ విశ్వంలో ఉన్న కోట్లాది సూర్యుళ్లు, గ్రహాలు, నక్షత్రాలు తమ కక్ష్యలను (ఒరేబిట్స్ ) దాటిపోకుండా ఒకదానితో ఒకటి బంధించబడి ఉండటానికి కారణం గురుత్వాకర్షణ శక్తి (గ్రావిటీ ). ఈ శక్తి గనుక లేకపోతే, విశ్వం ముక్కలై నశించిపోతుంది.

ఈ అండసరాచరాలన్నీ చెల్లాచెదురు కాకుండా, ప్రేమానురాగాలనే తాడుతో ఒకదానితో ఒకటి కట్టి, తనలోనే ఉంచుకున్న మహాశక్తి యొక్క పరాక్రమమే అమ్మవారి చేతిలో ఉన్న 'పాశం'. ఆమె సృష్టించిన ఆకర్షణ శక్తి వల్లే ఈ జగత్తంతా నడుస్తోంది!

మానవ శరీరంలో పాశం యొక్క ప్రాముఖ్యత తమిళంలో"పాశం"అనేపదానికి'(ప్రేమ),(ఆశ/కోరిక ), (బంధం) అని అనేక అర్థాలు ఉన్నాయి.

ఈ ఆయుధం మానవ శరీరంలో మన "కోరికలను" సూచిస్తుంది.

మనం దేనినైతే తీవ్రంగా కోరుకుంటామో, దేనిపై ఎక్కువ ప్రేమను పెంచుకుంటామో... దానిని మనవైపు లాక్కునే ఒక అయస్కాంత శక్తి (మాగ్నెటిక్ ఎనర్జీ ) మన మనస్సుకు ఉంది. మనం ప్రాపంచిక వస్తువులపై పాశాన్ని (మోహాన్ని) పెంచుకుంటే అది మనల్ని సంసార బంధాలలో నెట్టేస్తుంది; అదే పాశాన్ని (భక్తిని) అమ్మవారిపై ఉంచితే, అది మనల్ని పరమానంద స్థితికి తీసుకెళ్తుందని సిద్ధుల వాక్కు.

ఇచ్ఛాశక్తి మహాపాశం:

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం అమ్మవారి పాశాన్ని "ఇచ్ఛాశక్తి మహాపాశాయై నమః" అని కీర్తిస్తుంది. అంటే, మనుషులలో ఉండే 'అనుకున్నది సాధించే మహా శక్తి' ఆమె స్వరూపమే. మనకు కావలసిన వాటినిఆకర్షించుకునేశక్తినిఅమ్మవారు ఈఆయుధంద్వారామనకుప్రసాదిస్తుంది. అమ్మవారిచేతిలోఉన్నపాశంమనల్నిశిక్షించడానికికాదు;విశ్వంలోనిప్రతిఅణువునూప్రేమతోముడిపెట్టిఉంచడానికి!మనలోఉన్నపవిత్రమైనప్రేమానురాగాలు, లోతైన ఆకర్షణ శక్తి.. అమ్మవారి అనుగ్రహం వల్ల కలిగినవే అని గ్రహించడమే నిజమైన "శాక్త జ్ఞానం"!అని ఆ ప్రకటనలో సంగీత రాజమౌళి తెలిపారు

# చెక్ పవర్ రద్దుపై సర్పంచ్ దశరథ్ నిరసన దీక్ష

## సర్పంచ్ కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది: డా. పడకంటి రమాదేవి



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:



కుంటాల మండలం కల్లూరు గ్రామ సర్పంచ్ దశరథ్ కు చెక్ పవర్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆయన చేపట్టిన 48 గంటల నిరసన దీక్షకు బీఆర్ఎస్ నాయకురాలు డా. పడకంటి రమాదేవి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే ఒత్తిడితోనే సర్పంచ్ దశరథ్ చెక్ పవర్ ను రద్దు చేశారని ఆరోపిస్తూ, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన డా. పడకంటి రమాదేవి సర్పంచ్ కు సంఘీభావం ప్రకటించారు.

సర్పంచ్ దశరథ్ కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆయనకు అండగా ఉంటుందని డా. పడకంటి రమాదేవితెలిపారు.

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి న్యాయం జరగాలని, ఈ విషయంలో తగిన న్యాయం జరిగే వరకు పోరాటానికి మద్దతు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**నిరసన దీక్షకు పలువురు నాయకుల సంఘీభావం**

ఈ నిరసన కార్యక్రమంలో భైంసా మాజీ ఎంపీపీ రాజేశ్వర్, సిరిపెల్లి సర్పంచ్ సతీష్, ఆరెపల్లి, లోకేశ్వరం బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, భైంసాకు చెందిన అక్షయ్, సంపత్ పటేల్, రాయపూర్ కండ్లి సర్పంచ్ తో పాటు కుంటాల, నర్సాపూర్, కుబీర్, భైంసా మండలాలకు చెందిన పలువురు సర్పంచ్ లు పాల్గొని దశరథ్ కు మద్దతు తెలిపారు.

# రాఘవపేటలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు..

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేటలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్లసంజయ్‌జన్మదినోత్సవాన్నిపురస్కరించుకునిబీఆర్ఎస్‌పార్టీరాఘవపేటగ్రామశాఖఆధ్వర్యంలోఎమ్మెల్యేస్వగ్రామమైన రాఘవపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంతోషాచారి వేదమంత్రోచ్చరణలనడుమప్రత్యేకపూజలునిర్వహించి,ఎమ్మెల్యేడా.సంజయ్‌ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతోవర్ధిల్లాలని,ప్రజాసేవలోమరింతముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజుకుమార్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డు సభ్యులు అడపా హారిక, గురిజెల మాధురి, వీవీడీసీ చైర్మన్ అద్వాలా మల్లేశ్,బీఆర్ఎస్‌వీకోరుట్ల నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరి రాకేష్ యాదవ్, నాయకులు బండి రాజు, లోక రవి, గురిజెల రమేష్, తోట సంతోష్, బైరి రాజు కుమార్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఒడ్డం రవి, మాధం రమేష్, బైరి బక్కన్న, కాళేశ్వరపు సాయి, ఆకుల గంగారెడ్డి, మేకర్తి శంకర్, దండ్ల పోచయ్య తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు




సంజయన్న అభిమానులు పాల్గొన్నారు.

అలాగే రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బర్కశీ మల్లేష్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# కీసర ప్రధాన రోడ్డు పక్కన హోటల్ నిర్మాణం..

## స్థానికులు కంప్లైంట్ ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదా?ఇందులోని ఆంతర్యం ఏమిటి?



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

కీసర ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్లు 202,208లో భారీ హోటల్ నిర్మాణం జరుగుతుంది. స్థానికులు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారి మరియు కీసర డివిజన్ డిప్యూటీ కమిషనర్ రామలింగం పాత్రపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. భారీ స్థాయి లో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? కీసర డివిజన్ డిప్యూటీ కమిషనర్ రామలింగం పై వస్తున్న ఆరోపణలకు సమాధానం ఏమిటి? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాదానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అధికారిక రికార్డుల ఆదారంగా వాస్తవాలను వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలి. ఈ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జగిత్యాల జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు - జగిత్యాల జిల్లా ఎస్పీఅశోక్ కుమార్

## -జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు.



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

సెలవు లేని పోలీసులకు బతుకమ్మ ఆడటం ఎంతో ఉల్లాసంగా ఆడడంతోవారికివిరామం దొరికినట్టుందిఅని మహిలాపోలీసులుఅన్నారుతెలంగాణసంస్కృతి,సాంప్రదాయాలకుఅద్దంపట్టేబతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు, కోలాటాలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎస్పీఅశోక్ కుమార్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగఅనిఇలాంటివేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయంఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు తెలంగాణసంస్కృతికిచారిత్రకచిహ్నంబతకమ్మనిమరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగాప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితోబతుకమ్మసంబరాల్లోపాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ,పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు.

మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించినవారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐ లు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 20న సీఎం రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో ఈనెల 20న నిర్వహించనున్న దసరా ఉత్సవాల్లో పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఉన్నంత అధికారులు దగ్గరుండి పనులు పూర్తి చేయిస్తున్నారు. ఇప్పటికే వనపర్తి జిల్లా కలెక్టర్,నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని జిల్లా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ఏటీసీ కేంద్ర నిర్మాణ స్థలం, భూగర్భ మరుగునీటి శుద్ధి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య,దేవసహాయంతో కలిసి వివిధ శాఖల జిల్లాఅధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకుఅవసరమైన ఏర్పాట్లన్నింటినీ ముందస్తుప్రణాళికతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పర్యటన ప్రాంగణం సిద్ధం చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

గ్రామప్రజలకుఎలాంటిఇబ్బందులుకలగకుండావసరమైనసౌకర్యాలుకల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగాఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనేఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్యసమన్వయంతో పనిచేస్తూ పర్యటననుసజావుగా నిర్వహించేందుకు అధికారులుఅప్రమత్తంగాఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని డిఎస్పిని కలెక్టర్ ఆదేశించారు.

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లిలో నూతనంగానిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ),అండర్‌గ్రౌండ్‌డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా నూతనంగా మంజూరైన మూడు ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రత, మౌలికసదుపాయాలు, ఇతర ఏర్పాట్ల



విషయంలో ప్రత్యేక అప్రమత్తతపాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈసమావేశంలో కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వేంకటయ్య, ఉపసర్పంచ్వేమారెడ్డి, గ్రామ నాయకులు, మండల,నియోజకవర్గం, జిల్లా స్థాయి అన్నిశాఖలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చిరునవ్వులోనే నిజమైన సంతృప్తి

**చిన్న సేవతో విద్యార్థుల మనసుల్లో చెరగని స్థానం**

**సార్.. బాగున్నారా అంటూ మోహన్ రావు పటేల్ ను పలకరించిన విద్యార్థులు**

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వచ్చిన ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు బోస్లే మోహన్ రావు పటేల్ ను విద్యార్థులు ఆప్యాయంగా పలకరించారు.విద్యార్థులు "సార్.. బాగున్నారా" అంటూ పలకరించడంతో పటేల్ వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.

విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన బోస్లే మోహన్ రావు పటేల్ వారికి చదువుపై శ్రద్ధ పెట్టాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

**బాసర.శ్రీ సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు**

# రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి పూజలు





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్, సీనియర్ బీజేపీ నాయకులు బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి చేరుకున్న మోహన్ రావు పటేల్ కు ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, అర్చన, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.

అనంతరం మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రానున్న వేసవిలో కరువు పరిస్థితులు తలెత్తకుండా, ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు అనుకూల పరిస్థితులు ఉండాలని, గిట్టుబాటు ధరలు లభించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులు విద్యలో రాణించాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతోనే ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజా ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

చైర్మన్, మోహన్ రావు ప్రజా ట్రస్ట్
బీజేపీ సీనియర్ నాయకులు

# దర్శి మున్సిపాలిటీలో ఉద్రిక్తత.. చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారని వైసీపీ అభ్యర్థి వెన్నుపూస వెంకటరెడ్డి తీవ్ర ఆవేదన

## వార్తా లోకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ గుంజి అంకమ్మరావు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:



దర్శి మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయకుండా టీడీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని వైయస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నుపూస వెంకటరెడ్డి తీవ్రంగా ఆరోపించారు.

నామినేషన్ వేసేందుకు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన తనపై ప్రత్యర్థి పార్టీ రౌడీలు, టీడీపీ శ్రేణులు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా అవమానపరిచారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక రాజకీయ పార్టీ తరపున చైర్మన్ అభ్యర్థిగా ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేసే పూర్తి హక్కు రాజ్యాంగం ద్వారా తనకు ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ అరాచక పరిస్థితులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ మరియు పోలీసులు తక్షణమే స్పందించి, ఎలాంటి భయాలు లేకుండా తన నామినేషన్ సులభంగా దాఖలు చేసేలా తగిన రక్షణ చర్యలు కల్పించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.

# కనకదుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

తుళ్లూరులో దుర్గాష్టమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

గీత మందిరం సెంటర్ వద్ద అమ్మవారిని కనకదుర్గాదేవిగా సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా కుంకుమార్చన చేపట్టారు.

అలాగే శ్రీ వేణుగోపాలస్వామి, భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, మరియు శ్రీ మల్లికార్జున సమేత కనకదుర్గమ్మ ఆలయాల్లో సహస్ర నామార్చన, హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.

అయ్యన్న చెరువు వద్ద శ్రీ పోలేరమ్మకు అభయదుర్గా అలంకరణ చేసి, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

# ఏపీలో పతాక స్థాయికి 'స్థానిక' ఎన్నికల సందడి.. నామినేషన్లకు గడువు ముగింపు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అత్యంత ఉత్కంఠభరితంగా చివరి దశకు చేరుకుంది.

ఆదివారం మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలతో నామినేషన్ల గడువు ముగియనుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

గడువు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ బలగాలతో భారీ ర్యాలీలు నిర్వహించి, ఉత్సాహంగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.

ముఖ్యంగా విజయవాడలో జనసేన పార్టీ తరపున ప్రముఖ నాయకులు వంగవీటి రాధా నామినేషన్ వేయనుండగా, అప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థి భాగ్యలక్ష్మి తమ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు.

కేవలం విజయవాడలోనే కాకుండా విశాఖపట్నం, కడప, కర్నూలుతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన ప్రాంతాలలో నామినేషన్ల సందడి పతాక స్థాయికి చేరింది.

# హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి హౌస్ మోషన్ పిటిషన్



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

పుంగనూరు మున్సిపాలి చోటుచేసుకున్న పరిణామాలు మరియు ఘటనలపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

నామినేషన్ప్రక్రియపైతాామున్యాయపోరాటంకొనసాగిస్తామని ఆయన

ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి.రామచంద్రారెడ్డిలకుపుంగనూరులోకప్రవేశించవద్దని పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఈ పిటిషన్ రాజకీయ వర్గాల్లో అత్యంత చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై తదుపరి విచారణ మరియు పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.

# జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ చేసిన జిల్లా ఎస్పీ : డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:

విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని ఆదివారం దుర్గాష్టమి రోజున జిల్లా సాయుధ దళం (ఏఆర్) కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన ఆయుధాలు వాహనాలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజ ఒక గొప్ప సాంప్రదాయమని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక గా విజయదశమి జరుపుకుంటారని అన్నారు.



సమాజంలో చెడును పారద్రోలి ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల మధ్య లక్ష్యంగా పోలీసు అధికారులు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ప్రజలకు పోలీస్



అధికారులకు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు సిఐ అశోక్ రెడ్డి రిజర్వు ఇన్స్పెక్టర్లు జగన్ రాఘవరావు సబ్ ఇన్ స్పెక్టరు ఆర్మీ రిజర్వే పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు నియోజకవర్గం సమస్యలు

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:



కైకలూరు నియోజకవర్గ పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామం నుంచి కైకలూరు వెళ్లే ప్రధాన రహదారి అత్యంత దారుణంగా తయారైంది. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఈ మార్గంలో ప్రయాణించే పౌరులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

కనీసం వాహనం వెళ్లడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొనడంతో డ్రైవర్లు ఎటు వైపు నుంచి వెళ్లాలో తెలియక, వాహనాలను అదుపు చేయలేక తీవ్రంగా కంగారు పడుతున్నారు. ముఖ్యంగా పాఠశాల బస్సులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే డ్రైవర్లు, తల్లిదండ్రులు భయంతో అల్లాడిపోతున్నారు.

రహదారి సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఉదయం బడికి వెళ్లేటప్పుడు, సాయంత్రం తిరిగి ఇళ్లకు చేరుకునే సమయంలో గంటల కొద్దీ ఆలస్యమవుతోందని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ తీవ్రమైన సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, ప్రమాదాలు జరగకముందే రహదారికి

## ఆర్టీసీ ఎండీని కలిసిన ఎంప్లాయీస్ యూనియన్ నేతలు

అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):



మధిర: ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, హైదరాబాద్‌లో కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని స్వీకరించిన యూనియన్ నాయకులు ఆర్టీసీ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాబు, ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావుతో కలిసి మధిర డిపో కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగ భద్రత, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకుమారి, మధిర డిపో కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం



అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):

మధిర: పట్టణంలోనిరిక్రియేషన్ క్లబ్ కళ్యాణమండపంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చావా రామకృష్ణ, కార్యదర్శి ములకలపల్లి మోహన్‌రావు, పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, శిబిరం ఇన్‌ఛార్జి గూడూరు సత్యనారాయణతో పాటు క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగు లక్షల నోట్లతో మహాలక్ష్మి మండపం అలంకరణ



అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్): పట్టణంలోని లడక బజారులో దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడో రోజు శనివారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మండపాన్ని రూ. 4,00,116 కరెన్సీ నోట్లతో అందంగా అలంకరించారు. వలిశెట్టి శ్రీనివాసరావుఆదిలక్ష్మి స్వాతి, బొర్రా సోమయ్యలక్ష్మి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. పండుగ వేడుకలతో లడక బజారు సందడిగా మారింది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేశభక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల పాదయాత్ర



అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):

దెందుకూరు: అయ్యప్ప నామస్మరణతో దెందుకూరు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ మణికంఠ స్వామి శబరిమల యాత్రలో భాగంగా శ్రీ మందడపు అప్పారావు శిష్య బృందానికి చెందిన అయ్యప్ప స్వాములు గురుస్వాములు కిలారి రవి, కె.వి.ఆర్. ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర ప్రారంభించారు. దెందుకూరు నుంచి తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి బయలుదేరారు. దీక్షా నియమాలను పాటిస్తూ, స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామస్మరణతో పాదయాత్ర కొనసాగించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ యాత్ర భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని నింపింది.

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై అస్తవ్యస్తం..
## పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీగా నిలిచిన వాహనాలు

అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):



దసరా పండుగ సంబరాలు మరియు వరుస సెలవులు ఒకేసారి రావడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ అపూర్వ స్థాయికి పెరిగింది.

ముఖ్యంగా పంతంగి టోల్‌ప్లాజా వద్ద టోకెన్ల జారీ ఆలస్యం కావడంతో వాహనాలు కిక్కిరిసిపోయి మైళ్ల కొద్దీ నిలిచిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పండుగ పూట ఇళ్లకి వెళ్దామనుకుంటే హైవేపై ట్రాఫిక్ నరకం చూపిస్తోందని, ఆర్టీసీ బస్సులలోనూ ప్రయాణీకుల రద్దీ విపరీతంగా పెరిగిపోయిందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి మరియు వాహనాలు సజావుగా సాగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో తీవ్ర విషాదం..
## దసరా వేడుకల్లో కూలిన లైటింగ్ పోల్, విద్యార్థిని మృతి



అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):

హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో వైభవంగా నిర్వహించాల్సిన దసరా వేడుకలు తీవ్ర విషాదకర ఘటనతో కన్నీటి సంద్రంగా మారాయి.

కాలేజీలో అత్యంత ఘనంగా నిర్వహించిన 'సంగమం 2026' వేడుకల కోసం భారీ ఏర్పాట్లు చేయగా, అకస్మాత్తుగా వీచిన బలమైన ఈదురుగాలికి అక్కడ ఏర్పాటు చేసిన లైటింగ్ పోల్స్ ఒక్కసారిగా కుప్పకూలిపడ్డాయి. ఈ దుర్ఘటనలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న సోనా అనే విద్యార్థిని అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఆమె కవల సోదరితో పాటు మరో 19 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. విద్యార్థుల ప్రాణాల రక్షణలో యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీయడంతో పాటు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

## "క్రేజీ కల్యాణం" సినిమా ప్రేక్షకుల రివార్డ్స్ అందుకుంటోంది, అవార్డ్స్ కూడా సాధిస్తుంది - సక్సెస్ మీట్ లో 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ




'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందించారు. ఇటీవలే "క్రేజీ కల్యాణం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

నటి నీల ప్రియ మాట్లాడుతూ – క్రేజీ కల్యాణం లాంటి మంచి చిత్రంలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. కేరళ అమ్మాయి అయినా అనుపమ తెలుగింటి అమ్మాయిలా డైలాగ్స్ చెప్పి ఆకట్టుకుంది. ప్రేక్షకుల ఆదరణ వల్లే మా సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడింది. అన్నారు.

నటుడు గౌరిశంకర్ మాట్లాడుతూ – మా క్రేజీ కల్యాణం సినిమా థియేటర్ లో ప్రేక్షకులతో కలిసి చూశాను. థియేటర్ నిండిపోయింది. ప్రేక్షకులు తెరపై కామెడీ సీన్స్ వస్తే నవ్వుతున్నారు. ఎమోషనల్ సీన్స్ లో థియేటర్ సైలెన్స్ అవుతోంది. చాలా మంది అమ్మాయిలు తమ పేరెంట్స్ తో కలిసి మా సినిమా చూసేందుకు రావడం సంతోషంగా ఉంది. అన్నారు.

నటుడు లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ – డైరెక్టర్ బద్రప్ప నాకు తమ్ముడు లాంటి వాడు. కానీ ఈ సినిమాలో అవకాశం ఇవ్వడం ద్వారా నాకు దేవుడు అయ్యాడు. మా ప్రాంతాలైన మెదక్, సిద్ధిపేట, గజ్వేల్ లో ఎక్కడ థియేటర్ కు వెళ్లి మా సినిమా చూసినా ప్రేక్షకులు హౌస్ ఫుల్స్ అవుతున్నారు. నన్ను నటుడిగా గుర్తుపడుతున్నారు. అన్నారు

రైటర్ శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ – ఇది ప్రతి తండ్రి, కూతురు చూడాల్సిన సినిమా. ప్రేమ, బాధ్యత కారణంగా తండ్రి తన కూతురుకు కొన్ని నిర్బంధాలు పెడతాడు. ఆ నిర్బంధాలు దాటుకుని వచ్చిన ఒక కూతురు కథే ఈ సినిమా. ఒక రకంగా అభ్యుదయ మూవీ అనుకోవచ్చు. మా సినిమాలో అనుపమ తన పర్ ఫార్మెన్స్ తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. అన్నారు.

డీవోపీ శ్యామ్ దూపాటి మాట్లాడుతూ – మేము థియేటర్స్ లో ఆడియెన్స్ తో కలిసి మా సినిమా చూశాం. వాళ్లు ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా అని చెబుతున్నారు. పాజిటివ్ టాక్ ఉండటం వల్లే రోజు రోజుకూ బాక్సాఫీస్ వద్ద మా మూవీ స్ట్రాంగ్ అవుతోంది. అన్నారు.

ఆర్ట్ డైరెక్టర్ సాయి కదిర మాట్లాడుతూ – మా సినిమాను ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలోనూ ప్రతి చోటా పాజిటివ్ గా చెబుతూ పోస్ట్ లు చేస్తున్నారు. మా మూవీకి సపోర్ట్ గా నిలిచిన వారికి థ్యాంక్స్. అన్నారు.

రిసిస్ట్ డా.గోరటి వెంకన్న మాట్లాడుతూ – ఈ చిత్రంలో మూడు పాటలు రాశాను. పాటలు రాయడానికి కావాల్సినంత స్వేచ్ఛను దర్శకుడు ఇచ్చారు. తొలి సినిమా అంటే నిర్మాతలు అన్ని కమర్షియల్ హంగులు ఉండాలనుకుంటారు. కానీ ఎలాంటి అశ్లీలత, హింస, అసభ్యత లేకుండా చక్కటి ఫ్యామిలీ మూవీ నిర్మించడం నిర్మాతగా జగన్ మోహన్ రెడ్డి ప్యాషన్ ను చూపిస్తోంది. ఈ అవకాశాన్ని అంతే జాగ్రత్తగా ఉపయోగించారు దర్శకుడు బద్రప్ప. నరేష్, అనుపమ, తరుణ్ భాస్కర్, అఖిల్..ఇలా వీళ్లందరి నటన ఆకట్టుకుంది. ఒక పర్పస్ ఫుల్ మూవీగా మీ ముందుకు వచ్చిన క్రేజీ కల్యాణం సినిమాను ప్రేక్షకులే మరింత ముందుకు తీసుకెళ్లాలి. అన్నారు.

డైరెక్టర్ బద్రప్ప గాజుల మాట్లాడుతూ – మా క్రేజీ కల్యాణం సినిమాను ప్రతి ఆడ పిల్ల ఓన్ చేసుకుంటోంది. అమ్మాయిలు తమ కుటుంబంతో కలిసి మా సినిమాను చూస్తున్నారు. ఈ రోజు బతుకమ్మ పండుగ, ఇక రేపటి నుంచి మీ క్రేజీ కల్యాణం థియేటర్స్ లోనే సందడి చేస్తామంటూ అమ్మాయిలు చెబుతున్నారు. నేను నా జీవితంలో చూసిన మనుషులను స్ఫూర్తిగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందించాను. మా సినిమా ఇంత గ్రాండ్ గా మీ ముందుకు వచ్చి సక్సెస్ అందుకుందంటే అందుకు మా ప్రొడ్యూసర్ జగన్ మోహన్ గారే కారణం. ఆయన ధైర్యం వల్లే ఇదంతా సాధ్యమైంది. ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాను బాగా ఆదరిస్తున్నారు. వాళ్లు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వాళ్ల రెస్పాన్స్ తెలియజేస్తున్నారు. నిజాయితీగా ఒక మంచి కథ రాసి తీస్తే తప్పకుండా విజయం లభిస్తుందని మా క్రేజీ కల్యాణం సినిమాతో మరోసారి ప్రూవ్ అయ్యింది. అన్నారు.

ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ – ప్రీ రిలీజ్ తర్వాత మా టీమ్ అందరికీ షో వేశాం. సినిమా బాగుందని చెప్పారు. అలాగే బయట నుంచి ఎలాంటి రెస్పాన్స్ ఉంటుందో అని టెన్షన్ పడ్డాం. మా సినిమాకు సపోర్ట్ చేసి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ముందుగా మీడియా మిత్రుల్లో చాలా మంది నాకు మెసేజ్ లు, ఫోన్స్ చేసి మంచి సినిమా చేశారని అప్రిషియేట్ చేస్తున్నారు. మేము చాలా జిల్లాలు తిరిగి థియేటర్స్ కు వెళ్తున్నాము. అనుపమ కూడా మాతో పాటు థియేటర్ విజిట్స్ కు వస్తోంది. నరేష్ గారు తన వెహికిల్స్ లోనే ఒక ప్రొడ్యూసర్ లా మమ్మల్ని తీసుకెళ్తున్నారు. ఎక్కడ చూసినా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. పెద్ద సినిమాల మధ్య మీ సినిమా వేశారు కదా అంటున్నారు. కానీ పండక్కి అన్ని సినిమాలను ఆదరిస్తారని నమ్మాం. ఈ రోజు నుంచి మా సినిమా థియేటర్స్ లో మరింత పికప్ కాబోతోంది. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. మరోసారి మా టీమ్ అందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ – మేము థియేటర్స్ విజిట్స్ కు వెళ్లినప్పుడు ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి చాలా హ్యాపీగా ఫీలవుతున్నాం. ఇలాంటి మంచి సినిమా రావాలంటే బద్రప్ప లాంటి దర్శకుడు, జగన్ గారి లాంటి ప్రొడ్యూసర్, డా.గోరటి వెంకన్న లాంటి లిరిసిస్ట్, సురేష్ బొబ్బిలి లాంటి మ్యూజిక్ డైరెక్టర్..ఇలా టీమ్ అంతా ఉండాలి. ఇలాంటి సబ్జెక్ట్ ను నమ్మి సినిమా చేయాలంటే గట్స్, ప్యాషన్ ఉన్న ఇలాంటి టీమ్ కావాలి. పరదా సినిమా చేసినప్పుడు ఆ మూవీ కంటెంట్ మీద నమ్మకం ఉంది అని చెప్పాను. ఈ రోజు హాట్ స్టార్ లో ఆ సినిమా నెం.1 ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది. మంచి సినిమా చేస్తే ప్రేక్షకులు తప్పకుండా ప్రశంసిస్తారు అనేందుకు ఆ సినిమా ఎగ్జాంపుల్. నేను నా కెరీర్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రాలను ప్రయత్నిస్తున్నాను. దాంతో ప్రేక్షకులకు వినోదంతో పాటు ఒక చిన్న మెసేజ్ కూడా ఇవ్వగలుగుతున్నా. కొత్తగా మీకు ఏదో చెప్పాలని అనుకుంటాను. నా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్. ముఖ్యంగా నరేష్ గారి లాంటి ఆర్టిస్ట్ తో కలిసి పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఇలాంటి మంచి స్టోరీస్ ను సపోర్ట్ చేయడాన్ని ఇష్టపడతాను. ఫ్యామిలీస్ మా సినిమాను యాక్సెప్ట్ చేస్తున్నారు. అందుకే షోస్ పెరుగుతున్నాయి. హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. అన్నారు.

'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ మాట్లాడుతూ – మా సినిమాను మీడియా మిత్రులు చాలా సపోర్ట్ చేస్తున్నారు. రివ్యూస్ లో మంచి రేటింగ్స్ ఇచ్చారు. డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు మా సినిమాను ప్రశంసించి మా టీమ్ అందరినీ అభినందించారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నాం. మేము థియేటర్స్ విజిట్స్ కు వెళ్తూ మీడియా మిత్రుల స్పందన చూస్తున్నాం. దసరా పండక్కి రక్తపాతాల కథల సినిమాలతో పాటు రక్త సంబంధాల కథల సినిమాలు కూడా చూస్తామని తెలుగు ఆడియెన్స్ ప్రూవ్ చేశారు. మా డిస్ట్రిబ్యూటర్స్ నమ్మకం, ధైర్యం కూడా నిజమైంది. ఎమోషన్స్ లో ప్రతి తెలుగు వాడిని కలిపే సినిమా ఇది. అదే ఈ సినిమా సక్సెస్ కు కారణం. ఈ సినిమా రివార్డ్స్ తో పాటు అవార్డ్స్ కూడా సాధిస్తుంది. కథను నమ్మి మా ప్రొడ్యూసర్ బాగా ఖర్చు పెట్టి ఈ సినిమా నిర్మించారు. ఆయన ఈ రోజు దాదాపు బ్రేక్ ఈవెన్ లో ఉన్నారు. జగన్ మోహన్ లాంటి ప్రొడ్యూసర్స్ బాగుంటే ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని చేస్తారు. ఆయన ప్రాఫిట్స్ లోకి వెళ్తారు. ఇంత పెద్ద విజయాన్ని మా సినిమాకు ఇచ్చినందుకు ప్రేక్షకులకు, మీడియా మిత్రులకు థ్యాంక్స్. అన్నారు.

నటీనటులు – 'నవరసరాయ' డా. నరేష్ విజయ కృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

టెక్నికల్ టీమ్

---

కాస్ట్యూమ్ డిజైనర్ – జె.గాయత్రి దేవి
ఆర్ట్ డైరెక్టర్ – సాయి కదిర
ప్రొడక్షన్ డిజైనర్ – శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – అఖిల్ సాయి శ్రీమూర్తి

## ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

### కొమ్ముగూడలోని గొండ్వాణ రాయి సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):



జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొమ్ముగూడలోని గొండ్వాణ రాయి సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసీలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే దండారి ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో పంచాయతీ రాయి సెంటర్ పరిధిలోని వివిధ గ్రామాల పటేళ్లు, దండారి ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. దండారి ఉత్సవాలు ఆదివాసీలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటని, తరతరాలుగా వస్తున్న ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఈ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, కళలు, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. దండారి ఉత్సవాల నిర్వహణ కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రభుత్వం రూ. 1.50 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ దండారి ఉత్సవాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి సీతక్క, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు ఆత్రం సుగుణక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సార్ మేడి పూసం సోనేరావ్, గీత ధర్ దుర్వ యశ్వంత్, పవన్, గంగు, జ్ఞానేశ్వర్, లక్ష్మన్, ఆనంద్ రావ్, అరుణ్, 28 గ్రామాల పటేల్స్,దండారి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్లీ గోడిసేరా లో గంగ నీళ్ల జాతర

అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):



లోకేశ్వరం మండలంలోని అర్లీ గోడిసెరలో ని గ శీగ నీళ్ల జాతర ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసన్న వినోద్, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గంగ నిళ్ళ జాతర ఘనంగా జరుపుకుంటామని గోదావరి నది వరకు మంగళ వాయిద్యాలతో శివసత్తులు మరియు గ్రామస్తులు భక్తులు నడుచుకుంటూ వెళ్లి గోదావరి నది నీళ్లు తీసుకువచ్చి గ్రామంలోని దేవతలకు గంగాభిషేకం చేసి అభిషేకాలు అర్చనలు నిర్వహించి గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని పాడి పంటలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతునికి ప్రార్థన చేస్తారు ఈ కార్యక్రమంలో వి డీసీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఘనంగా రావణ దహనం.. ధర్మ విజయానికి నిదర్శనం

అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):



విజయదశమి వేడుకల సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా అక్టోబర్ 20వ తేదీ నాడు జరగనున్న రావణ దహనానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరిగే ఈ వేడుకల్లో,వరంగల్,కరీంనగర్,ఆదిలాబాద్, హైదరాబాద్‌లోని పలు మైదానాల్లో రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. నాంపల్లి, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వంటి చోట్ల పాత సంప్రదాయం ప్రకారం రావణుడితో పాటు కుంభకర్ణ, మేఘనాథుల దిష్టిబొమ్మలను కూడా దహనం చేయనున్నారు.

# భద్రాద్రిలో డిప్యూటీ తహశీల్దార్ ఆత్మహత్య..

## వేధింపుల వల్లే ప్రాణాలు తీసుకున్నారంటూ లేఖ

## కలకలం



అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఒక ప్రైవేట్ లాడ్జిలో డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీనారాయణ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర కలకలం రేపింది.

దసరా పండుగ సమయంలో కొంతమంది మీడియా ప్రతినిధులు, కంప్యూటర్ ఆపరేటర్ రజిత తనను తీవ్రంగా వేధించినట్లు లక్ష్మీనారాయణ తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

చిన్న ఖర్చుల పేరుతో కోట్లాది రూపాయలు డిమాండ్ చేస్తూ, డబ్బు ఇవ్వకపోతే లైంగిక వేధింపుల

ఆరోపణలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించారని ఆయన ఆ లేఖలో వెల్లడించారు.

నిరంతరం సాగిన ఈ వేధింపుల ఒత్తిడి తట్టుకోలేకే తాను బలవన్మరణానికి పాల్పడుతున్నానని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు.

# చిలకలదోనలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన మంత్రాలయం ఎస్సై మల్లికార్జున






- ఎన్నికల నేపథ్యంలో చిలకలదోనలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కోడ్ అమలుపై ఆరా

అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను మంత్రాలయం ఎస్సై ఎస్. మల్లికార్జున తనిఖీ చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిలకలదోన గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, ఎంపీపీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట కానిస్టేబుల్ రామకృష్ణ ఉన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎటువంటి గొడవలకు తావులేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లోనిరంతరంతనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు..

# బతుకమ్మ పూల కోసం వెళ్లిన వ్యక్తిపై ఎలుగుబంటి బీభత్సం.. తీవ్ర గాయాలు



అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో బతుకమ్మ పండుగ సందర్భంగా తంగేడు పూల కోసం గుట్ట వద్దకు వెళ్లిన వంకాయల లక్ష్మణ్‌పై ఎలుగుబంటి అకస్మాత్తుగా దాడి చేసింది. ఈ ఘటనలో లక్ష్మణ్ తీవ్రంగా గాయపడగా, ప్రస్తుతం ఆయన వేములవాడ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొందుతున్నారు. ఆ ప్రాంతం అటవీ ప్రాంతం కావడంతో అక్కడ ఎలుగుబంట్ల సంచారం ఎక్కువగా ఉందని, సాయంత్రం వేళల్లో అవి పొలాల్లోకి వస్తున్నాయని స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు తక్షణమే స్పందించి ఎలుగుబంట్ల సంచారాన్ని అరికట్టేందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దసరా ఎఫెక్ట్: ప్రత్యేక బస్సుల్లో 50% అదనపు ఛార్జీల పెంపు




అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):

బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) నడుపుతున్న దాదాపు 7,000 ప్రత్యేక బస్సులపై 50 శాతం అదనపు ఛార్జీలను వసూలు చేస్తోంది.

ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 16 ప్రకారం, అక్టోబర్ 9, 10, 16, 17, 25, 26 తేదీలలో ఈ పెంపు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. సాధారణ బస్సులకు ఈ ఛార్జీల పెంపు వర్తించదని స్పష్టం చేశారు.

పండుగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపుతో ప్రయాణీకులు తీవ్ర ఆర్థిక భారానికి గురవుతుండగా, ప్రైవేట్ ఆపరేటర్లు కూడా ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అల్లరి నరేష్ హీరోగా నటిస్తోన్న భక్తిరస చిత్రం ‘కనకదుర్గ’ నుంచి తొలి పాట విడుదల..

## ‘అమ్మ కనకదుర్గ’ అంటూ సాగే భక్తి గీతాన్ని విజయవాడలో ఆవిష్కరించిన తమన్ అండ్ టీమ్

అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):




నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న భక్తిరస చిత్రం ‘కనకదుర్గ’ నుంచి తొలి పాట ‘అమ్మ కనకదుర్గ’ను విజయవాడలో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ పాటను జీ మ్యూజిక్ కంపెనీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. తమన్ ఎస్ సంగీతం అందించిన ఈ పాటకు సిరాశ్రీ సాహిత్యం అందించారు. కనకదుర్గమ్మ దివ్య అనుగ్రహం, శక్తి, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా ఈ పాటను రూపొందించారు. భక్తి ప్రధానంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలోని అంతర్లీన భావాన్ని ఈ పాట ఆవిష్కరిస్తోంది.

విజయవాడలో ఈ పాటను విడుదల చేయడం వెనుక ప్రత్యేకమైన కారణం ఉంది. శ్రీ కనకదుర్గమ్మవారి ప్రసిద్ధ ఆలయం ఉన్న ఈ నగరానికి అమ్మవారితో విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. ముఖ్యంగా నవరాత్రులు, భవానీ దీక్షల సమయంలో లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. అలాంటి పవిత్ర నగరంలో ఈ పాటను విడుదల చేయడం ద్వారా, అమ్మవారిపై ప్రజలకు ఉన్న భక్తి విశ్వాసాలను ఈ పాటతో ముడిపెట్టారు. సినిమా సంగీత ప్రయాణానికి శ్రీకారం చుడుతున్న ఈ పాట, అమ్మవారి పట్ల భక్తులకున్న ఆరాధనా భావానికి ప్రతిబింబంగా నిలుస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు ఈ పాట ఎంతో ప్రత్యేకమైనది. కనకదుర్గమ్మవారికి పరమ భక్తుడైన తమన్, అమ్మవారి దర్శనం కోసం తరచూ విజయవాడకు వెళ్తుంటారు. ఆ భక్తి భావమే ఈ పాటలోనూ ప్రతిబింబించింది. మధురమైన స్వరాలు, అర్థవంతమైన సాహిత్యంతో రూపొందిన ‘అమ్మ కనకదుర్గ’ గీతం.. భక్తుడు అమ్మవారిని ప్రార్థించే భావోద్వేగాన్ని ఆవిష్కరిస్తోంది. సినిమా పరిధిని దాటి, అమ్మవారిపై భక్తులకు ఉన్న ఆరాధనా భావాన్ని సంగీత రూపంలో ఈ పాట చాటిచెబుతోంది.

ఈ చిత్రంలో అల్లరి నరేష్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తుండగా, బీవీఎస్ రవి కథను అందించారు. అమ్మవారి ఆధ్యాత్మిక విశిష్టత నేపథ్యంలో భక్తి, యాక్షన్, భావోద్వేగాల కలయికగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తాజాగా విడుదలైన తొలి పాట.. అమ్మవారిపై భక్తి విశ్వాసాలను ప్రతిబింబిస్తూ సినిమా ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది.

భవానీ దీక్ష సంప్రదాయంతో ఈ సినిమాకు ఉన్న అనుబంధం.. అల్లరి నరేశ్ తన పాత్ర కోసం సిద్ధమైన తీరులోనూ కనిపించింది. షూటింగ్ సమయంలో ఆయన దీక్ష నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అనుసరించారు. ఇందులో భాగంగా మాంసాహారాన్ని తీసుకోలేదు. చెప్పులను ధరించలేదు.

విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చిత్ర బృందం సమక్షంలో ఈ పాటను విడుదల చేశారు. ‘అమ్మ కనకదుర్గ’ పాటతో సినిమా ప్రమోషన్లకు శ్రీకారం చుట్టిన చిత్ర బృందం.. భక్తి, సంగీతానికి ప్రాధాన్యమిస్తూ ప్రేక్షకులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తోంది. ఈ సందర్భంగా..

హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ “అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. మా నాన్నఈవీవీ సత్యనారాయణ గారు విజయవాడ కనకదుర్గమ్మకు పరమ భక్తులు. నేను ఇప్పటివరకు ఎన్నో డిఫరెంట్ జోనర్స్ మూవీస్ చేశాను. అయితే తొలిసారి ‘కనకదుర్గ’ అనే భక్తిరస చిత్రంలో నటిస్తున్నాను. అందుకే ఈ వేడుకను నిర్వహించడానికి విజయవాడ సరైన వేదిక అని భావించాం. ఈ నవరాత్రుల్లో ఎక్కడ చూసినా మార్మోగిపోయేలా ఒక పాటను కంపోజ్ చేయాలని తమన్ గారిని కోరాను. ఆయన అద్భుతమైన పాటను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ముందుకు తీసుకెళ్లడంలో సహకరించిన బీవీఎస్ రవి గారికి, అజిత్ ఠాకూర్ గారికి, సునీల్ చైనాని గారికి నా కృతజ్ఞతలు. అలాగే మా దర్శకుడు ప్రదీప్ మద్దాలి గారికి, పాటల రచయిత సిరాశ్రీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా షూటింగ్ పూర్తయింది. సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది” అని అన్నారు.బిర్లా స్టూడియోస్ సహ నిర్మాత సునీల్ చైనాని మాట్లాడుతూ.. “కనకదుర్గమ్మవారి భక్తి విశ్వాసాలతో ముడిపడిన విజయవాడలో, నవరాత్రుల పవిత్ర సమయంలో ‘అమ్మ కనకదుర్గ’ పాటను విడుదల చేయడం ఎంతో ప్రత్యేకం. తమన్ తనదైన శైలిలో ఈ పాటకు ప్రాణం పోశారు. సినిమాలో కీలకమైన భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను తన సంగీతంతో అద్భుతంగా ఆవిష్కరించారు. అమ్మవారి ఆలయంలోనే ఆమెను కీర్తిస్తూ రూపొందించిన ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. ఈ సందర్భంగా కనకదుర్గమ్మవారి ఆశీస్సులు కోరుకుంటున్నాం” అన్నారు.

టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు అజిత్ ఠాకూర్, బీవీఎస్ రవి మాట్లాడుతూ.. “అమ్మవారితో ఎంతో ఆధ్యాత్మిక అనుబంధం ఉన్న విజయవాడలో ‘అమ్మ కనకదుర్గ’ పాటను విడుదల చేయడం మాకు ఎంతో ప్రత్యేకమైన సందర్భం. తమన్ ఎస్ సంగీతం, సిరాశ్రీ సాహిత్యం ఈ పాటలో కనకదుర్గమ్మవారి భక్తి భావాన్ని, దివ్యశక్తిని అద్భుతంగా ఆవిష్కరించాయి. ఈ పాట భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు, వారి ప్రార్థనలు, పండుగ వేడుకల్లో భాగం కావాలని కోరుకుంటున్నాం. భక్తి విశ్వాసాల నేపథ్యంలో రూపొందిస్తున్న ఈ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే మా ప్రయాణంలో ఈ పాట విడుదల ఒక అర్థవంతమైన తొలి అడుగు” అన్నారు.

జీ మ్యూజిక్ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సుజల్ పరేఖ్ మాట్లాడుతూ “సంగీతానికి భాష, సంస్కృతి, తరాలకు అతీతంగా ప్రజలను అనుసంధానించే శక్తి ఉందని జీ మ్యూజిక్ కంపెనీ విశ్వసిస్తుంది. ‘అమ్మ కనకదుర్గ’ పాట కనకదుర్గమ్మవారి ఆధ్యాత్మిక విశిష్టతను, భక్తి సంగీతానికి ఉన్న శక్తిని చాటిచెబుతుంది. ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉంది. ఈ గీతం నవరాత్రి వేడుకల్లో, భక్తులు అమ్మవారిని స్మరించుకునే సందర్భాల్లో ఒక ప్రత్యేక భాగం కావాలని ఆశిస్తున్నాం” అని అన్నారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. “కనకదుర్గమ్మవారు నా హృదయంలో ఎప్పుడూ ఎంతో పవిత్రమైన స్థానంలో ఉంటారు. అందుకే ‘కనకదుర్గ’ చిత్రం నాకు చాలా ప్రత్యేకం. ‘అమ్మ కనకదుర్గ’ పాటకు సంగీతం అందించడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ పాట కేవలం ఓ సంగీత రచనలా కాకుండా.. భక్తుడు అమ్మవారిని ప్రార్థించే సమయంలో కలిగే గాఢమైన భావోద్వేగాన్ని, అమ్మవారి అపారమైన శక్తిని, కరుణను ప్రతిబింబించేలా ఉండాలని కోరుకున్నాను. అమ్మవారి దర్శనం కోసం తరచూ వచ్చే విజయవాడలో ఈ పాటను విడుదల చేయడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఈ గీతం ప్రతి భక్తుడి హృదయాన్ని తాకి, వారి ప్రార్థనలు, పండుగ వేడుకల్లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అన్నారు.

‘అమ్మ కనకదుర్గ’ పాట ప్రస్తుతం జీ మ్యూజిక్ కంపెనీ యూట్యూబ్ ఛానెల్‌తో పాటు ప్రముఖ మ్యూజిక్

# నవదుర్గ సేవాసమితి పైడిమడుగు ఆధ్వర్యంలో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

- గర్భధారణ సమయంలో నవమాసలు మోసే మహిళల గురించి మరియు అమ్మ గురించి క్లుప్తంగా వివరించే చిత్రాన్ని అద్భుతంగా ప్రదర్శించారు





అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మండలంలోని పైనుమడుగు గ్రామంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా దుర్గాష్టమి రోజు ఆదివారం రోజున మహితాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల సత్యనారాయణ కోల్ల కృష్ణారెడ్డి పాలడుగు ఆనందం దుర్గాదేవిని దర్శించుకున్నారు. గ్రామంలో ఇటిక్యాల వాస్తవ్యులైన దైవ సమానులు చెన్నమనేని నవనీత వెంకటకృష్ణా రావు గారు నిర్మించిన వెంకటేశ్వర ఆలయం నందు కొలువుదీరిన నవదుర్గమ్మ వారిని దర్శించుకోవడం జరిగింది ఇక్కడ ఎంతో అంగరంగ వైభవంగా నవరాత్రి వేడుకలు జరుపుతున్నారు. దుర్గమ్మ వారి మండపం నందు నవరాత్రులలో ప్రతి రోజు తొమ్మిది రోజుల పాటు దుర్గమ్మ రోజుకు ఒక అవతారం అలంకరణ చేస్తున్నట్లుగా నవ మాసాలు తన కడుపులో బిడ్డను నవమాసాలు మోస్తూ ప్రతి మాసం ఏ విధంగా మహిళలు గర్భధారణ జీవన పరిమాణం బరువు గర్భస్థంలో శిశువు అభివృద్ధి ఏ నెలలో శిశువు ముఖ్య లక్షణాలు ఎలా మొదలవుతాయి మరియు పోషకాలు ఏలా అందించాల్సిన ఆహారం గూర్చి మహిళలు నవ మాసాలలో ఎలా తీసుకోవాల్సిన నియమ నిబంధనలు చాలా చక్కగా చిత్రపటాలు మండపంలో అలంకరించారు.

అమ్మ గురించి అమ్మ గురించి చాలా చక్కగా క్లుప్తంగా వివరించిన నవ దుర్గా సేవాసమితి వారు జననం జీవనం మోక్షం అన్ని అమ్మే , కుటుంబానికి సర్వస్వం అమ్మ, మొదట ఆట పాట అమ్మ , అడగకుండానే ఆకలి తీర్చేది అమ్మ, తప్పులను సరిదిద్దేది అమ్మ , జ్ఞానానికి మొదట అడుగు అమ్మ, మొదటి వైద్యురాలు అమ్మ , మొదటి గురువు అమ్మ , ప్రేమకు ప్రతిరూపం అమ్మ , ఈ విధంగా చక్కగా భక్తులకు కనువిందుగా ఆహ్లాదకరంగా చిత్రపటాలను దుర్గమ్మ వారి ఆలయం నందు రూపొందించడంతో భక్తులు ఎంతో సంతోషంతో అమ్మవారిని దర్శించుకుంటూ చిత్రపటాలను వీక్షిస్తూ అందరూ వారి వారి సెల్ ఫోనుల యందు చిత్రపటాలను ఫోటోలతో బంధించుకుంటూ వచ్చిన వారంతా ఫోటోలు దిగుతూ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వలిమా వేడుకలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

జన నాడి న్యూస్: ఆసిఫాబాద్



ఆసిఫాబాద్: కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ పట్టణంలో నిర్వహించిన వలిమా వేడుకలో పాల్గొన్నారు.బిన్ హమీద్ కుటుంబానికి చెందిన ఆయూబ్ బిన్ మహమ్మద్ బిన్ హమీద్ వివాహానంతర వలిమా వేడుకకు మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావుతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,

బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్ల, డీసీసీ ఉపాధ్యక్షులు తారిక్, భీంరావ్, మండల అధ్యక్షులు రాపర్తి మురళి, పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్, మైనారిటీ సెల్ సెక్రటరీ అజిముద్దీన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు కమల్ నాథ్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వాంకిడి మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, యూత్ కాంగ్రెస్ రెబ్బెన మండల అధ్యక్షుడు సాయి,మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, జమీర్, బాబా, వసంత్ రావు, ఆదే బాబురావు, దానెష్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# సలాలా నుంచి బయలుదేరిన ఐఎన్ఎస్ సుదర్శిని ‘లోకయాన్--2026’లో కొనసాగుతున్న సముద్రయానం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):**
భారత నౌకాదళానికి చెందిన మూడు తెరచాప స్తంభాల శిక్షణ నౌక ఐఎన్ఎస్ సుదర్శిని ఒమన్‌లోని సలాలా నౌకాశ్రయం నుంచి బయలుదేరింది. అక్టోబర్ 14 నుంచి 17 వరకు అక్కడ పర్యటించిన ఈ నౌక, చారిత్రాత్మక ‘లోకయాన్--2026’ సముద్రయాత్రను కొనసాగిస్తోంది.
సలాలా పర్యటనలో భారత నౌకాదళం, రాయల్ నేవీ ఆఫ్ ఒమన్ సిబ్బంది మధ్య వృత్తిపరమైన పరస్పర చర్చలు, క్రీడా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలు ఇరు దేశాల నౌకాదళాల మధ్య స్నేహబంధాన్ని, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేశాయి.పదో నెలలోకి ప్రవేశించిన లోకయాన్--2026 యాత్ర భారత సముద్ర వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. నౌకాదళ శిక్షణార్థుల్లో నౌకాయాన నైపుణ్యాలు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఈ యాత్ర దోహదపడుతోంది.అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తూ భారతదేశ సౌహార్ద రాయబారిగా ఐఎన్ఎస్ సుదర్శిని సముద్ర భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తోంది. ‘వసుధైవ కుటుంబకం’ స్ఫూర్తిని చాటుతూ, వివిధ ప్రాంతాల భద్రత, అభివృద్ధికి పరస్పర సహకారాన్ని పెంపొందించే ‘మహాసాగర్’ దార్శనికతను ముందుకు తీసుకెళ్తోంది.

## పంజాబ్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించనున్న అమిత్ షా
## ‘చిట్టా’ మాదకద్రవ్య వ్యాపారాన్ని ప్రశ్నించి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలతో 20న భేటీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):**
పంజాబ్‌లో ‘చిట్టా’గా పిలిచే సింథటిక్ మాదకద్రవ్యాల వ్యాపారులకువ్యతిరేకంగాగళమెత్తిప్రాణాలుకోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర హోం, సహకార శాఖల మంత్రిఅమిత్‌షాఅక్టోబర్20న పరామర్శించనున్నారు. మాన్సా, సంగ్రూర్, గురుదాస్‌పూర్‌లలో బాధిత కుటుంబాలను కలుసుకోనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ‘ఎక్స్’ వేదికగా స్పందించిన అమిత్ షా పంజాబ్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ఊబిలోకి నెట్టడంలో పంజాబ్ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదల్లేదని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో అనేక కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయని, వారు అనుభవిస్తున్న దుఃఖాన్ని మాటల్లో వర్ణించలేమని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారాన్ని ప్రశ్నించే వారి గొంతులను నొక్కే ప్రయత్నాలు ఫలించవని అమిత్ షా స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలకు రాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.‘చిట్టా’ అక్రమ వ్యాపారంలో పాల్గొనే వారిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి కటకటాల వెనక్కి పంపుతుందని తెలిపారు. పంజాబ్‌తోపాటు దేశమంతటినీ మాదకద్రవ్యాల బెడద నుంచి విముక్తి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తామని అమిత్ షా పేర్కొన్నారు.

# లేహ్ నుంచి తీవ్ర అస్వస్థతలో ఉన్న రోగి తరలింపు
## ప్రతికూల వాతావరణంలో అర్ధరాత్రి వైమానిక దళం అత్యవసర సేవలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):**
తీవ్ర అస్వస్థతతో ఉన్న 30 ఏళ్ల పౌరుడిని భారత వైమానిక దళం అత్యవసరంగా లేహ్ నుంచి ఢిల్లీలోని పాలంకు తరలించింది. స్వల్ప వ్యవధిలో అందిన సమాచారం మేరకు సీ--130జే విమానంతో అర్ధరాత్రి ఈ వైద్య తరలింపు కార్యక్రమాన్ని చేపట్టింది. చీకటి, ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య వైమానిక దళ సిబ్బంది సమన్వయంతో సకాలంలో రోగిని పాలంకు చేర్చారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)కు తరలించారు.క్లిష్ట పరిస్థితుల్లోనూ అత్యవసర మానవతా అవసరాలకు తక్షణం



స్పందించగల భారత వైమానిక దళం కార్యాచరణ సన్నద్ధతకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.

# ప్రాంతీయ రవాణాలో నమో భారత్ కొత్త అధ్యాయం
## మూడేళ్ల సేవలకు గుర్తుగా ‘నమో భారత్ దివస్’
## వేడుకలు.. 4.5 కోట్లకు పైగా ప్రయాణాలు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (త్రైనెట్ న్యూస్):**
నమో భారత్ రైలు సేవలు మూడేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయ రాజధాని ప్రాంత రవాణా సంస్థ (ఎన్‌సీఆర్‌టీసీ) అక్టోబర్ 17న న్యూఢిల్లీలో ‘నమో భారత్ దివస్--2026’ వేడుకలను నిర్వహించింది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖల మంత్రి మనోహర్‌లాల్, కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మనోహర్‌లాల్ మాట్లాడుతూ.. ఆధునిక, సురక్షితమైన రవాణాపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నమో భారత్ ఆదరణ నిదర్శనమన్నారు. 82 కిలోమీటర్ల ఢిల్లీ--ఘజియాబాద్--మీరట్ కారిడార్‌లో ఇప్పటివరకు 4.5 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపారు. మెరుగైన రవాణా నగరాల మధ్య దూరాన్ని తగ్గించడంతోపాటు ప్రజలకు ఉపాధి, విద్య, వ్యాపార అవకాశాలను చేరువ చేస్తుందని పేర్కొన్నారు.
సాహిబాబాద్--దుహాయ్ డిపో మధ్య 17 కిలోమీటర్ల ప్రాధాన్య విభాగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ 2023 అక్టోబర్ 20న ప్రారంభించడంతో నమో భారత్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అనంతరం దశలవారీగా విస్తరించిన మొత్తం 82 కిలోమీటర్ల కారిడార్‌ను, మీరట్ మెట్రోతో కలిపి 2026 ఫిబ్రవరి 22న ప్రధాని జాతికి అంకితం చేశారు.
ప్రస్తుతం రోజూ 1.10 లక్షల మందికి పైగా ప్రయాణికులు నమో భారత్ సేవలను వినియోగిస్తున్నారు. ఇటీవల ఒక్కరోజులోనే సుమారు 1.68 లక్షల మంది ప్రయాణించి అత్యధిక రద్దీ రికార్డు నమోదైంది. వేగవంతమైన, తరచుగా అందుబాటులో ఉండే సేవలతో కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆర్థిక కేంద్రాలకు ప్రయాణం సులభమవుతోందని ఎన్‌సీఆర్‌టీసీ తెలిపింది.
పర్యావరణ పరిరక్షణ, ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం కోసం ‘సోలార్ ఆన్ ట్రాక్’, సొంత అవసరాలకు 110 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం అభివృద్ధి వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించింది. వివిధ రవాణా వ్యవస్థల అనుసంధానం, స్టేషన్లకు చేరుకునేందుకు, అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లేందుకు సౌకర్యాల మెరుగుదలపై దృష్టి సారించినట్లు పేర్కొంది.
ఢిల్లీ--పానిపట్--కర్నాల్, ఢిల్లీ--గురుగ్రామ్--బెహ్రోర్ కారిడార్లకు త్వరలో అనుమతులు లభించే అవకాశముందని తెలిపింది. ఘజియాబాద్--జేవర్, నోయిడా--ఫరీదాబాద్--గురుగ్రామ్ కారిడార్లు సమగ్ర ప్రాజెక్టు నివేదికల దశలో ఉన్నాయని వెల్లడించింది.
సురక్షితమైన, విశ్వసనీయమైన, పర్యావరణహిత ప్రాంతీయ రవాణా వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించామని ఎన్‌సీఆర్‌టీసీ ఎండీ శలభ్ గోయల్ అన్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు వార్షిక పురస్కారాలు అందజేశారు. సంగీత, నృత్య ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు
## మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థించాలని మహిళలను కోరిన మంత్రి**

**హుస్నాబాద్, త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**
హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మహిళలు, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ పండుగ సందర్భంగా గౌరమ్మను పూజిస్తూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ఆందోళన ఉందని, మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ వ్యవసాయానికి అవసరమైన



సమృద్ధి వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా జీవించాలని గౌరమ్మను ప్రార్థించాలని సూచించారు. బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సును కోరుకునే మహిళలు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కూడా ప్రార్థించాలని అన్నారు.రంగురంగుల పూలతో ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళలు, ఆడపడుచులు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,





కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు, మహిళలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

# CULT కంటెంట్ గ్లోబల్‌గా కనెక్ట్ అవుతుంది. యాక్షన్‌తో పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. ఆడియన్స్‌ను ఒక కొత్త వరల్డ్‌కి తీసుకెళ్తుంది:
## ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్‌సేన్



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్, తారక్ సినిమాస్, గ్లోబల్ స్లాషర్ ఫిల్మ్ ‘CULT’డెడ్లీ సర్వైవల్ గేమ్ ట్రైలర్ లాంచ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ CULT చిత్రంతో డార్క్ వరల్డ్ లోకి అడుగుపెడుతున్నారు. హీరోగా నటించడంతో పాటు ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించి, దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. తారక్ సినిమాస్ బ్యానర్‌పై సందీప్ కాకరాల నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని, వాస్తవ జీవితంలో చోటుచేసుకున్న భయానక ఘటనల స్ఫూర్తితో రూపొందించిన భారతదేశపు తొలి స్లాషర్ థ్రిల్లర్. సినిమా థియేట్రికల్ రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రమాదం, హింస, ఊహించని మలుపులతో నిండిన భయానక ప్రపంచాన్ని ఈ ట్రైలర్ పరిచయం చేస్తోంది.
గోవాలోని ఒక నిర్మానుష్య ఐలాండ్ ఎస్టేట్‌లో 300 మందికి పైగా చిక్కుకుపోవడంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆ ప్రాంగణం చుట్టూ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ఉండటంతో పాటు, ఎంట్రీ గేట్ వద్ద ఆర్‌డీఎక్స్ పేలుడు పదార్థాలను అమర్చడంతో అక్కడి నుంచి తప్పించుకోవడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. ప్రాణాలతో బయటపడాలంటే ప్రాణాంతకమైన గేమ్స్‌లో పాల్గొనడం తప్ప మరో మార్గం ఉండదు. ప్రతి నిర్ణయం ప్రాణాల మీదకు తెచ్చే ప్రమాదం ఉన్న ఈ గేమ్స్‌లో ఎవరు నిలబడతారు? ఎవరు ప్రాణాలు కోల్పోతారు? అనే ఉత్కంఠ నెలకొంటుంది. ఈ భయానక పరిస్థితుల్లో చిక్కుకున్న వారిలో డీఎస్పీ సంకల్ప్ నాయక్ కూడా ఒకరు. పరిస్థితులు మరింత ప్రమాదకరంగా మారుతున్న కొద్దీ ఆయన తనదైన రీతిలో ఈ సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.
టీజర్‌లో విశ్వక్‌సేన్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారని సూచించగా, ట్రైలర్ ఆయన పాత్రలో మరో కోణాన్ని ఆవిష్కరించింది. డ్రగ్స్ అంటే తీవ్రంగా వ్యతిరేకించే, నేరస్థులను తనదైన కఠినమైన పద్ధతిలో ఎదుర్కొనే బాడాస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించారు. దూకుడు, యాటిట్యూడ్, హ్యూమర్ కలగలిసిన ఈ పాత్ర సినిమా డార్క్ బ్యాక్ డ్రాప్ కి ఆకర్షణను తీసుకొస్తుంది. విశ్వక్‌సేన్ తనదైన స్టైల్, తీవ్రతతో పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు.
గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పోషించిన కీలక పాత్రలను కూడా ట్రైలర్‌లో పరిచయం చేశారు. ఈ పాత్రలన్నీ కలిసి ఉత్కంఠభరితమైన కథను ముందుకు నడిపిస్తున్నాయి.
రచయితగా, దర్శకుడిగా విశ్వక్‌సేన్ ఈ విభిన్నమైన కథాంశాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. థ్రిల్లింగ్ మూమెంట్స్, హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు, హాస్యాన్ని మేళవిస్తూ కథనాన్ని రూపొందించారు. దీంతో ‘చజఖురు’ ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచింది.
తరుణ్ భాస్కర్ రాసిన డైలాగ్స్ సన్నివేశాలకు మరింత పదును తీసుకొచ్చాయి. అరవింద్ ములే రూపొందించిన ప్రొడక్షన్ డిజైన్ స్లాషర్ జానర్‌కు తగిన డేంజర్ వాతావరణాన్ని సృష్టించింది. సినిమాటోగ్రాఫర్ అరవింద్ విశ్వనాథన్ తన ప్రత్యేకమైన విజువల్స్, ఉత్కంఠను పెంచే కెమెరా వర్క్‌తో ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్లారు. రవి బస్రూర్ అందించిన ఇంటెన్స్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ను మరింత పెంచుతూ సన్నివేశాలకు బలాన్ని చేకూర్చింది. రవి తేజ గిరిజాల ఎడిటింగ్ . సాంకేతిక బృందం సినిమా మొత్తం ప్రభావవంతంగా రూపొందడంలో కీలక పాత్ర పోషించింది.
విభిన్నమైన కథాంశం, డేంజర్ నేపథ్యం, ఆసక్తికరమైన హీరో పాత్ర, స్టైలిష్ ప్రెజెంటేషన్‌తో ‘చజఖురు’ ట్రైలర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసి, సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం అక్టోబర్ 30న తెలుగు, హిందీ, ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ భాషల్లో ఒకేసారి థియేటర్లలో విడుదల కానుంది.
హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ..అందరికీ నమస్తే. మనం ఎప్పుడూ భయం, స్ట్రెస్, యాంగ్జైటీ తీసుకోకూడదు. ఇవ్వాలి.. ఇచ్చి పడేయాలి. ఈ సినిమా లాంచ్ చేసినప్పుడు మా యాక్టింగ్ గురువు తాజుద్దీన్ గారిని పిలిచి డైరెక్ట్ చేయమని చెప్పాను. కాకపోతే ఈ మధ్యకాలంలో నా నుంచి వచ్చిన కొన్ని సినిమాలు అనుకున్నంతగా రాణించలేదు. ఒకరుని ఒడ్డుకి లాగాలంటే నేను ఒడ్డున ఉండాలి. అందుకే ఈ సినిమాని నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పాను. ఈ సందర్భంగా ఆయనకు సారీ చెప్తున్నాను. నేను నా డైరెక్టర్‌ని నమ్ముతాను. ఫలితం ఎలా ఉన్నప్పటికీ అందరం కలిసే సినిమా చేస్తాం. ఒక సినిమా వర్కవుట్ కాకపోవడానికి కేవలం డైరెక్టర్ కారణం కాదు. చాలా కారణాలు ఉంటాయి. ‘ఫలక్‌నుమా దాస్’ సినిమాకి నా కోసం నేను నిలబడ్డాను. ఇప్పుడున్న పరిస్థితుల్లో ‘కల్ట్’ సినిమాని కూడా నేనే డైరెక్ట్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఇది చాలా గ్రాండ్ ఫిల్మ్. ఇందులో ఎలాంటి ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్ ఉండవు. చాలా హానెస్ట్‌గా ఈ సినిమా చేశాం. అందరం కష్టపడి పనిచేశాం. ఇందులో 150 మంది ప్రొఫెషనల్ యాక్టర్స్ ఉన్నారు. అందరూ జీవితంలో గొప్ప స్థాయికి వెళ్లాలి, ఎదగాలిని పెద్ద పెద్ద డ్రీమ్స్‌తో వచ్చిన యాక్టర్స్. నా కోసం ఈ సినిమాలో భాగమయ్యారు. ఈ సినిమా మొదటి ఐదు నిమిషాలకే మీ అందరినీ ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. మీకు ట్రైలర్ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది గ్లోబల్ కంటెంట్. అందుకే సినిమాని జపనీస్, స్పానిష్ భాషల్లో డబ్ చేశాం. ఇది భాషను దాటి వెళ్లే సినిమా. రెండు గంటల 20 నిమిషాల పాటు ఇంటెన్స్ డ్రామా ఉంటుంది. యాక్షన్ కంటే ఆడియన్స్ డ్రామాకి కనెక్ట్ అవుతారు. నేను ఎక్స్‌పెరిమెంట్ చేసిన ప్రతిసారీ ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు. అదే నమ్మకంతో ఈ సినిమా చేస్తున్నాను.
యాక్టర్ ఈజీ మాట్లాడుతూ..కార్తికేయ, అనిరుధ్ అందరితో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్నిచ్చింది. రవి బస్రూర్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. విశ్వక్ అన్నకి థాంక్యూ. అక్టోబర్ 30న తప్పకుండా ఈ సినిమాని మీరందరూ థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాను.
అనిరుధ్ మాట్లాడుతూ..ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా హ్యాపీగా ఉంది. నాకు అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. ఈ టీమ్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది.
కార్తికేయ మాట్లాడుతూ..ఇది థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా. జీవితంలో ఎలాంటి స్ట్రెస్ తీసుకోకూడదు. ఏదైతే అది అయిందని ముందుకు వెళ్లాలి. విశ్వక్ అన్న ట్రైలర్‌లో చెప్పినట్టు ఏదైతే అది అయిందని ముందుకు వెళ్లాలి. నాకు ఈ సినిమాలో మంచి అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. విశ్వక్ అన్నకి సినిమా అంటే మ్యాడ్ పాషన్. ట్రైలర్‌కు మించిన ఎక్స్‌పీరియన్స్ థియేటర్‌లో ఉంటుంది.
తారక్ పొన్నప్ప మాట్లాడుతూ..ట్రైలర్ అద్భుతంగా ఉంది. ఇది నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. ‘పుష్ప’లో చేసిన క్యారెక్టర్ తర్వాత మరో స్థాయిలో చేసిన క్యారెక్టర్ ఇది. ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన విశ్వక్‌కి థాంక్యూ. కచ్చితంగా మీరందరూ చాలా ఎంజాయ్ చేస్తారు.
సందీప్ కాకరాల మాట్లాడుతూ.. ఇది విశ్వక్ విశ్వరూపం. అక్టోబర్ 30న థియేటర్లలో కలుద్దాం.
నటీనటులు: విశ్వక్‌సేన్, గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, కార్తికేయ, అనిరుధ్ భాస్కర్, ఈజీ, యజ్ఞ తుర్లపాటి, కబీర్ భారతీయ, విశాక్ నాయర్, చేబూరి వివేక్.
సాంకేతిక బృందం:
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: విశ్వక్‌సేన్
నిర్మాత: సందీప్ కాకరాల
బ్యానర్: తారక్ సినిమాస్
సంగీతం: రవి బస్రూర్
సంభాషణలు: తరుణ్ భాస్కర్
సినిమాటోగ్రఫీ: అరవింద్ విశ్వనాథన్
ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ ములే
ఎడిటర్: రవి తేజ గిరిజాల
కాస్ట్యూమ్ డిజైనర్: జి. అన్నపూర్ణ
ఫైట్స్: కరుణాకర్, జాషువా
పీఆర్వో: వంశీ-శేఖర్
మార్కెటింగ్: హ్యాష్‌ట్యాగ్ మీడియాశిక్షణలో ఉన్న సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం ప్రత్యేక వారసత్వ పర్యటన
హైదరాబాద్, త్రైనెట్ న్యూస్,
అక్టోబర్ 17: తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, వారసత్వ శాఖ ఆధ్వర్యంలో శిక్షణలో ఉన్న సుమారు 170 మంది సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం శనివారం ప్రత్యేక వారసత్వ పర్యటన నిర్వహించారు. ఈ పర్యటన చారిత్రక కట్టడం చార్మినార్ వద్ద ప్రారంభమై, ప్రసిద్ధ చారిత్రక భవనం చౌమహల్లా ప్యాలెస్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు హైదరాబాద్ నగర చరిత్ర, విశిష్ట నిర్మాణ శైలి, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం లభించింది. హైదరాబాద్ నగర సాంస్కృతిక గుర్తింపులో ఈ చారిత్రక కట్టడాల ప్రాధాన్యతను, వాటి చారిత్రక నేపథ్యాన్ని శిక్షణలో ఉన్న అధికారులకు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక సంపదపై అవగాహన కల్పించడంతో పాటు, రాష్ట్ర పర్యాటక ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు అధికారులకు

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



# అలరించిన 'బాలోత్సవ్' సంగీత, నృత్యోత్సవాలు ఆకట్టుకున్న ప్రత్యక్ష వాద్యసంగీత ప్రదర్శన



**హైదరాబాద్, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

సంస్కార భారతి, సంచాలన స్కూల్ ఆఫ్ డాన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాలోత్సవ్' జాతీయ సంగీత, నృత్యోత్సవం కళ్యాణ్ యాంఫీ థియేటర్‌లో కళావైభవంగా సాగింది. సంగీత, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ముఖ్యఅతిథిగా హాజరైన విశ్రాంత బ్యాంకు మేనేజర్ కొమరశెట్టి నరసింహారావు, శ్రీధన్వి కళానిలయం వ్యవస్థాపకురాలు అరుణ స్వరూప్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెలా 'బాలోత్సవ్' పేరిట సంగీత, నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.

సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన లైవ్ ఆర్కెస్ట్రా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంగీతం, లయ, మాధుర్యం మేళవించిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. నట్టువాంగంలో కుమారి సంచలనా కృష్ణ, గాత్రంలో సాయి మానస, మృదంగంపై హరికృష్ణ, వయోలిన్‌పై సాయి కొలంక సహకారం అందించారు.

సంచాలన స్కూల్ ఆఫ్ డాన్స్ సలహాదారు లయన్ డాక్టర్ సింగిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్కార భారతి తెలంగాణ ప్రాంత్ ఉపాధ్యక్షురాలు పద్మ కల్యాణ్, బోయిన్‌పల్లి అధ్యక్షురాలు శ్రీవల్లి శర్మ పాల్గొన్నారు.

# ఆసియా పారా క్రీడల్లో భారత బృందానికి ప్రధాని శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (ట్రైనెట్ న్యూస్):**

జపాన్‌లోని ఐచి--నగోయాలో ఆసియా పారా క్రీడలు--2026 ప్రారంభమవుతున్న సందర్భంగా భారత క్రీడాకారుల బృందానికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత పారా అథ్లెట్ల పట్ల దేశం ఎంతో గర్విస్తోందని ప్రధాని పేర్కొన్నారు. వారి పట్టుదల, అంకితభావం, మొక్కవోని స్ఫూర్తి 140 కోట్ల మంది భారతీయులకు ప్రేరణగా నిలుస్తున్నాయని కొనియాడారు.

క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో పోటీల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ప్రధాని ఆకాంక్షించారు

# నేడే ఫ్యూచర్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. పోలీస్ కమిషనరేట్ ప్రారంభం, అభివృద్ధిపై సమీక్ష



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18**

: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు (సోమవారం) ఫ్యూచర్ సిటీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 3:30 గంటలకు ఇబ్రహీంపట్నంలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించనున్నారు. ఈసందర్భంగాయూనివర్సిటీకార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన అంశాలను పరిశీలించనున్నారు.అనంతరం సాయంత్రం 6 గంటలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (నియామ్ ) క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై నిర్వహించే సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ ప్రాంతంలో చేపట్టనున్న కార్యక్రమాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# విదేశాల్లోనూ బతుకమ్మ వైభవం.. తెలుగు సంప్రదాయాలకు కొత్త తరం వారధి



**అంతర్జాతీయం ,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విదేశాల్లో నివసిస్తున్న తెలుగు కుటుంబాలను కూడా ఒక్కచోట చేర్చుతోంది. న్యూజిలాండ్, మలేషియా, దుబాయ్ వంటి ప్రాంతాల్లో తెలుగు ప్రజలు పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయపాటలు,నృత్యాలతోవేడుకలుజరుపుకుంటున్నారు. పిల్లలకు పూల పేర్లు, స్థానిక వృక్షజాలం, ప్రకృతి పరిరక్షణ గురించి తెలియజేసే కార్యక్రమాలుగా కూడా కొన్ని వేడుకలు రూపుదిద్దుకుంటున్నాయి. కుటుంబ సభ్యులు, తెలుగు సంఘాలు కలిసి పండుగను నిర్వహించడం ద్వారా మాతృభాష, సంప్రదాయాల పట్ల కొత్త తరంలో అనుబంధం పెరుగుతోంది.







# ట్యాంక్‌బండ్‌పై అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు 700 మంది కళాకారులతో 30 కళారూపాల ప్రదర్శన

**నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత**
**-గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ,**
**హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క**
**సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల సందడి**
**త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమం-మంత్రి జూపల్లి కృష్ణారావు**











**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 18:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాల వైభవాన్ని చాటుతూ హుస్సేన్‌సాగర్ తీరంలోని ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన మహా బతుకమ్మ ర్యాలీతో ట్యాంక్‌బండ్ పరిసరాలు పూలవనాన్ని తలపించాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను చేతబూని మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ సంబంధాలకు, గ్రామీణ సమైక్య జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు నగరంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా , ఆయన సతీమణి జానకి శుక్లా , రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రముఖ సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తదితరులు హాజరయ్యారు. వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, కవులు, రచయితలు, కళాకారులు వేడుకల్లో పాల్గొన్నారు. సుమారు 700 మంది కళాకారులు 30 రకాల కళారూపాలను ప్రదర్శించి తెలంగాణ జానపద కళల గొప్పతనాన్ని చాటిచెప్పారు.

బతుకమ్మ పండుగ స్ఫూర్తితో ప్రకృతి, జలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
–గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నీటి వృథాను అరికట్టి, జలవనరులను సంరక్షించుకోవడాన్ని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, మహిళా శక్తికి, ప్రకృతి పట్ల ప్రజలకున్న ఆరాధనా భావానికి ప్రతీక అనిపేర్కొన్నారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాల నేపథ్యంలో ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకత మరింత పెరిగిందని గవర్నర్ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదవడం భవిష్యత్తులో నీటి సంక్షోభంపై హెచ్చరికగా భావించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ఇప్పటి నుంచే నీటి పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టడం, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, చెరువులను పరిరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం వంటి చర్యలకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. జల సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు.

ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేసుకోవాలని గవర్నర్ రైతులకు సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా స్థానిక వాతావరణానికి అనుకూలమైన, తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని కోరారు.

బతుకమ్మ పండుగ స్ఫూర్తితో ప్రకృతి, జలవనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భావితరాలకు సురక్షితమైన, సుభిక్షమైన భవిష్యత్తును అందించేందుకు సమష్టిగా ముందుకు రావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ బతుకమ్మ, నవరాత్రి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ గౌరీ అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి ఇంటా సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ-మంత్రి సీతక్క**

బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఎన్ని కష్టాలు, కరువు పరిస్థితులు ఎదురైనా తెలంగాణ మహిళలు మొక్కవోని ధైర్యంతో తమ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఆడబిడ్డ గౌరమ్మలా గౌరవించబడాలని ఆకాంక్షించారు. కుటుంబాల్లోనే కాకుండా మహిళలు పనిచేసే ప్రతి చోటా వారికి తగిన గౌరవం, ఆదరణ లభించాలని అన్నారు.

బతుకమ్మ పండుగ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేస్తూ, దూరమైన బంధుమిత్రులను కలిపే వేడుకగా నిలుస్తుందని సీతక్క పేర్కొన్నారు. పుట్టింటికి, అత్తింటికి మధ్య అనుబంధాలను బలోపేతం చేసే ఈ పండుగ గ్రామీణ సమైక్య జీవన విధానానికి సజీవ సాక్ష్యమన్నారు. ప్రకృతి, పూలు, చెరువులు, పంటలతో ముడిపడిన బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పట్టణాలు, పల్లెల్లో సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు

**శ్రీజానపద కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి-మంత్రి జూపల్లి కృష్ణారావు**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళారూపాలకు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండుగ అని, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి అన్నారు. రంగురంగుల పూలను పేర్చి ప్రకృతిని పూజించే ఈ పండుగ కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతను చాటుతుందని పేర్కొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలు, పూల అలంకరణలు, జానపద కళారూపాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తోందన్నారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రభుత్వంతోపాటు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

తెలంగాణ జానపద గేయాలు ప్రస్తుతం సోషల్ మీడియా రీల్స్ నుంచి సినిమా పాటల వరకు విశేష ప్రజాదరణ పొందుతున్నాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఒకప్పుడు ప్రాంతీయ భాషల్లోని పాటలకు పరిమితమైన ఆదరణ ఉండేదని, ప్రస్తుతం తెలంగాణ జానపద గేయాలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. గద్దర్, సుద్దాల అశోక్ తేజ వంటి ప్రముఖుల నుంచి నేటి గాయకులు, గేయ రచయితల వరకు అనేక మంది కళాకారులు తెలంగాణ భాష, యాస, సంస్కృతిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని అభినందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కళాకారులను గౌరవించడం అంటే మన సంస్కృతిని గౌరవించడమేనని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ కళారూపాలకు మరింత ప్రాచుర్యం కల్పించడంతోపాటు, కళాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను భావితరాలకు పరిచయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మన భాష, యాస, పల్లె జీవనశైలి, జానపద సంపదను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

**త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమం**

సమాజంలో ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. సంస్కృతి అంటే కేవలం ఆటపాటలు మాత్రమే కాదని, అది మన జీవన విధానానికి, ఆలోచనా విధానానికి ప్రతిబింబమని వివరించారు. ప్రతి కుటుంబంలో సంతోషం శాశ్వతంగా ఉండాలంటే ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

అవసరం ఉన్నా లేకున్నా అనవసర ఖర్చులు చేయడం, గొప్పలకు పోయి అప్పులు చేయడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం వంటి ముఖ్యమైన అంశాలకు ప్రాధాన్యమిస్తూ, అవసరాలకు అనుగుణంగా ఖర్చులు చేయాలని సూచించారు.

ప్రతి ఆడబిడ్డ ముఖంలో పండుగ రోజు కనిపించే సంతోషం ఏడాది పొడవునా ఉండాలంటే సమాజంలో ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో త్వరలో 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు, సినీ ప్రముఖులు భాగస్వాములై తమ సహకారం అందించాలని కోరారు. సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను ప్రభుత్వాలు మాత్రమే పూర్తిగా నియంత్రించలేవని, ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని అన్నారు. లఘుచిత్రాలు, జానపద కళారూపాలు, పాటలు, నాటకాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లోనే కాకుండా పర్యాటక ప్రాంతాల్లోనూ స్థానిక కళాకారులతో ప్రదర్శనలు నిర్వహిస్తే వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. కళాకారుల ప్రతిభను సమాజానికి ఉపయోగపడేలా వినియోగించుకోవడంతోపాటు, వారి జీవనోపాధికి తోడ్పడే కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

**700 మంది కళాకారులతో 30 కళారూపాల ప్రదర్శన**
**తెలంగాణ జానపద వైభవాన్ని చాటిన కళాకారులు**

సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా సుమారు 700 మంది కళాకారులు 30 రకాల కళారూపాలను ప్రదర్శించారు. తెలంగాణ గ్రామీణ జీవనశైలి, జానపద సంప్రదాయాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ నృత్యాలు, జానపద గేయాలు, కళాకారుల ప్రదర్శనలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి.

సుమారు 700 బతుకమ్మలతో హుస్సేన్‌సాగర్ తీరంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ ఆడుతూ, పాటలు పాడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్‌లో ఆ వివరాలను ప్రచురించారు. సర్ ప్రక్రియ ముగిసిన రాష్ట్రాల్లో 70 లక్షల మంది అర్హులైన ఓటర్లను మాత్రమే వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చని అన్నారు.సర్ ముగిసిన రాష్ట్రాల్లో 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని ప్రచారం జరుగుతోంది. అయితే, అవి ఇంకా డ్రాఫ్ట్ స్టేజ్ డిలీషన్లలోనే ఉన్నాయి. అంటే ఆ ఓటర్ల పేర్లను రికార్డుల నుంచి తొలగించాలా వద్దా అన్న ప్రతిపాదన ఉంది. వాటిలో మరణాలు, రీలొకేషన్లు, డూప్లికేషన్ వంటి చట్టబద్ధమైన కారణాలు ఉన్నాయి. అలాగే తుది ఓటరు జాబితాలు ఇంకా పబ్లిష్ కాని రాష్ట్రాలు కూడా అందులో ఉన్నాయి. జనాభా, అధికారిక జనన మరణాల డేటా, సర్‌కు ముందు జరిగిన రిజిస్ట్రేషన్లు వంటి వివరాల ఆధారంగా 70 లక్షల మంది ఓటర్లను వివరణ లేకుండా తొలగించి ఉండవచ్చు. వివరణ లేకుండా అంటే 70 లక్షల మందిలో ప్రతి ఒక్కరినీ తప్పుగా తొలగించారని కాదు' అని భల్లా పేర్కొన్నారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136